సంపుటి : 9
సంచిక : 297
సోమవారం
20 జూలై 2026
పేజీలు : 12
వెల : 2/-

E-PAPER

# విశ్వం వాయిస్

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

10 YEARS CELEBRATING

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT

CERCULATED AT : • WEST GODAVARI • VISAKHAPATNAM • SRIKAKULAM • VIJAYANAGARAM • VIJAYAWADA • HYDERABAD • BANGLORE • CHENNAI, • DELHI • MUMBAI • TIRUPATHI • ANANTAPUR • GUNTUR • KADAPA • KHAMMAM • KARIMNAGAR • KURNOOL • NELLORE • NIZAMABAD • ONGOLE






Contact For Ads:
7579339999


తిరుమలలో గదుల కేటాయింపు

## ఇక సులభతరం

టీటీడీ కొత్త విధానం పూర్తి వివరాలు



**తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే సామాన్య భక్తులు వసతి గదుల కోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులకు టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానమ్స్) స్వస్తి పలికింది. గదుల కోసం కేంద్రీయ విచారణ కార్యాలయం (సీఆర్వో) వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సిన అవసరం లేకుండా, సులభతరమైన, ఆధునిక సాంకేతికతతో కూడిన నూతన విధానాన్ని అమలులోకి తెచ్చింది. ఈ విధానం ద్వారా ఉప విచారణ మిగతా .. 2లో..

రూ.కోట్ల విలువైన

## భూమి కబ్జాకు యత్నం



తమ్మినేని సహా కుటుంబ సభ్యులపై కేసు

**శ్రీకాకుళం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఓ భూ వ్యవహారంలో వైకాపా నేత, శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంతో పాటు ఆయన కుటుంబసభ్యులపై శ్రీకాకుళం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. మధ్యవర్తిత్వం చేసిన వారితో పాటు మొత్తం 13 మందిపై కేసు నమోదవగా 8 మందిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. "శ్రీకాకుళంలోని బలగ పరిధి సర్వే నంబర్ 35/13లో ఉన్న రూ.3 -4కోట్ల విలువైన భూమి కబ్జాకు కొందరు యత్నించారు. ఈ భూమికి సంబంధించి 1992-1998 మధ్య కొన్ని అమ్మకాల లావాదేవీలు జరిగాయి. అంధవరపు గోవిందరాజులు అనే వ్యక్తి బతికి ఉండగానే చనిపోయినట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రం సృష్టించారు. ఒడిశాలోని జయపురకు చెందిన అడబాల రజనీని గోవిందరాజులు కుమార్తె అంధవరపు రజనీగా చూపించి తమ్మినేని చిరంజీవి నాగ్ పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు. స్థలానికి ప్రహరీ నిర్మించే ప్రయత్నాన్ని అసలు యజమాని కుటుంబ సభ్యులు అడ్డుకుని పోలీసులను ఆశ్రయించడంతో నకిలీ పత్రాలు, తప్పుడు వారసత్వం సృష్టించడం, తప్పుడు రిజిస్ట్రేషన్ తదితర అంశాలు వెలుగులోకి వచ్చాయి.


**వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ మహేశ్వర్‌రెడ్డి**

ఈ వ్యవహారం వెనుక తమ్మినేని సీతారాం, ఆయన భార్య వాణి ఉన్నట్లు గుర్తించాం. ఈ కేసులో మిగతా .. 2లో..

అర్ధరాత్రి నగ్నంగా వీధుల్లో పరుగెత్తి..

## ఆపై చెరువులో దూకి

మేడిపల్లి ఠాణా పరిధిలో కలకలం రేపిన యువతి ఆత్మహత్య



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** చిన్న వయసులోనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగం.. రూ.లక్షల్లో జీతం.. ఆనందంగా సాగిపోతున్న ఆమె జీవితం ఒక్కసారిగా మారిపోయింది. విధుల్లో ఒత్తిడి భరించలేక ఇంటికే పరిమితమైంది. అకస్మాత్తుగా అర్ధరాత్రి వేళ వీధుల్లో నగ్నంగా పరుగెత్తుకుంటూ వెళ్లింది. మధ్యలో ఆలయంలో మొక్కింది. తిరిగి పరుగెత్తుకుంటూ వెళ్లి చెరువులో దూకి బలవన్మరణానికి పాల్పడింది. హైదరాబాద్‌లోని మేడిపల్లి మిగతా .. 2లో..

వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అనుచరుడి

## భూ ఆక్రమణపై నిరసన



**కారంపూడి (మాచర్ల), విశ్వం వాయిస్ న్యూస్ :** ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని, నిరుపేదలకు పంచాలని గిరిజనులు, రైతులు ఆదివారం ఆందోళనబాట పట్టారు. పల్నాడు జిల్లా మాచర్ల మండలం 7వ మైలురాయి ప్రాంతంలోని ఎత్తిపోతలకు వెళ్లే మార్గంలో ఆక్రమిత రాళ్లగుట్ట పోరంబోకు భూమి వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గిరిజనులు, రైతులు మాట్లాడుతూ సర్వే నంబరు 65, 66లో 47.16 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. అందులో మిగతా .. 2లో..




టీడీపీ పెద్దల జేబులు

## నింపడానికే ఈ స్కామ్

రామాయపట్నం పోర్టుపై టీడీపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్న జగన్



**విశ్వం వాయిస్ న్యూస్ :** రామాయపట్నం పోర్టు విషయంలో ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమైన రామాయపట్నం పోర్టును టీడీపీ పెద్దల జేబులు నింపేందుకు ఓ భారీ స్కామ్‌గా మార్చారని, రాష్ట్ర ఖజానాకు వేల కోట్ల రూపాయల నష్టం కలిగించేందుకు సిద్ధమయ్యారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేస్తూ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించారు.

**మా హయాంలో పురోగతి... ఇప్పుడు ప్రైవేటుపరం**

నవ్యాంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి పోర్టులే మిగతా .. 2లో..

72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు

## సీఎం చంద్రబాబు అభినందనలు

నిన్న జాతీయ సినీ అవార్డులు ప్రకటించిన కేంద్రం
విజేతలపై అభినందనల వర్షం
తెలుగు చిత్ర పరిశ్రమ సాధించిన విజయాలు గర్వకారణమన్న ముఖ్యమంత్రి
కళ, సంస్కృతి, సినిమా మన అస్తిత్వానికి మూలస్తంభాలని వ్యాఖ్య
తెలుగు సినిమా మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్ష



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. విజేతలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, తెలుగు చిత్ర పరిశ్రమ సాధించిన విజయాలపై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. తెలుగు సినీ పరిశ్రమకు చెందిన నటీనటులు, మిగతా .. 2లో..

ఫిఫా ప్రపంచకప్ ఫైనల్..

## కేరళ, మణిపూర్ పాఠశాలలకు సెలవు



**విశ్వం వాయిస్ న్యూస్ :** భారళ ప్రభుత్వం స్కూల్ పిల్లలకు శుభవార్త చెప్పింది. ఫిఫా ప్రపంచకప్ ఫైనల్ సందర్భంగా సోమవారం పాఠశాలలకు సెలవు ప్రకటించింది. జనరల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ పరిధిలోని అన్ని పాఠశాలలకు ఈ నిర్ణయం వర్తిస్తుందని తెలిపింది. ఆదివారం రాత్రి అర్జెంటీనా-స్పెయిన్ మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనుంది. మ్యాచ్‌ను చూసేందుకు అవకాశం కల్పించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరగా.. వారి విజ్ఞప్తిని మిగతా .. 2లో..




(మొదటిపేజీ తరువాయి)

## రూ.కోట్ల విలువైన భూమి కబ్జాకు యత్నం

నిందితులుగా ఉన్న అడబాల రజనీ (ఎ1), తెలుగు సతీష్ కుమార్ (ఎ2), సలిపిల్లి లక్ష్మణరావు (ఏ3), ముదాడ్ల ఉపేంద్ర కుమార్ (ఎ8), జెగురిపాటి ఉపేంద్ర రావు (ఎ9), మామిడి గోపాలకృష్ణ (ఎ10), సాంబాన సాంబశివరావు (ఎ11), కూన పెద్దిరాజు (ఎ12)ను అరెస్ట్ చేశాం. త్రినాథ్ (ఎ4 ), తమ్మినేని చిరంజీవి నాగ్ (ఎ5), తమ్మినేని సీతారాం (ఎ6), తమ్మినేని వాణి (ఎ7), బొడ్డేపల్లి అరుణ (ఎ13) (సబ్‌రిజిస్ట్రార్)పై దర్యాప్తు కొనసాగుతోంది. మిగిలిన నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తాం" అని ఎస్పీ తెలిపారు.

## తిరుమలలో గదుల కేటాయింపు ఇక సులభతరం

కార్యాలయాల ద్వారా భక్తులకు వేగంగా గదులను కేటాయిస్తూ వారి సమయాన్ని, శ్రమను ఆదా చేస్తోంది.

**రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇలా..**

వసతి గది కావాలనుకునే భక్తులు ముందుగా తిరుమలలోని సీఆర్వో కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుంచి గదులు అందుబాటులో ఉన్నంత వరకు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. క్యూలైన్‌లో తమ వంతు వచ్చిన తర్వాత, భక్తులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డు లేదా దాని జిరాక్స్ కాపీతో పాటు, ఫోన్ నంబర్‌ను అక్కడి కౌంటర్‌లో అందించాలి. అనంతరం ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా వారి వివరాలను నమోదు చేసుకుంటారు. ఈ సమయంలో భక్తులు తమకు కావాల్సిన గది కేటగిరీని ఎంచుకోవచ్చు.

ఎ కేటగిరీ: రూ.50, రూ.100 అద్దె గల గదులు ఉంటాయి. బీ కేటగిరీ: రూ.1000 అద్దె గల గదులు అందుబాటులో ఉంటాయి. ఈ ప్రక్రియ పూర్తి కాగానే, రిజిస్ట్రేషన్ విజయవంతమైనట్లు నిర్ధారిస్తూ భక్తులకు ఒక అక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్ ఇస్తారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సౌకర్యార్థం టీటీడీ తాగునీరు, అల్పాహారం, మరుగుదొడ్ల వంటి సదుపాయాలను కూడా ఏర్పాటు చేసింది.

**గది కేటాయింపు సమాచారం**

రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక, భక్తులు సీఆర్వో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన డిజిటల్ డిస్ ప్లే బోర్డులను గమనిస్తూ ఉండాలి. రిజిస్ట్రేషన్ క్రమ సంఖ్యల వారీగా గదులు కేటాయించబడుతున్న సమాచారం ఈ బోర్డులపై కనిపిస్తుంది. తమ రిజిస్ట్రేషన్ నంబర్ డిస్ ప్లే అయిన 15 నిమిషాల్లోపే, వారు నమోదు చేసిన ఫోన్ నంబర్‌కు గది కేటాయింపునకు సంబంధించిన పూర్తి వివరాలతో ఒక ఎస్ఎంఎస్ వస్తుంది. ఒకవేళ ఎస్ఎంఎస్ రాకపోయినా, భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సీఆర్వో వద్ద ఉన్న కియోస్క్ మెషీన్లలో తమ అక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్‌ను స్కాన్ చేయడం ద్వారా గది కేటాయించిన ఉప విచారణ కార్యాలయం వివరాలు తెలుసుకోవచ్చు.

**ఉప విచారణ కార్యాలయంలో చెల్లింపు**

ఎస్ఎంఎస్ లేదా కియోస్క్ ద్వారా సమాచారం అందిన తర్వాత, భక్తులు నేరుగా తమకు గది కేటాయించిన ఉప విచారణ కార్యాలయానికి వెళ్లాలి. అక్కడ గది అద్దె రుసుమును తప్పనిసరిగా ఆన్‌లైన్ పద్ధతిలో (ఫోన్ పే, గూగుల్ పే, యూపీఐ, క్రెడిట్/డెబిట్ కార్డు) మాత్రమే చెల్లించాలి. నగదు చెల్లింపులకు అవకాశం లేదు. రుసుము చెల్లించిన వెంటనే వారికి గది తాళాలు అందజేస్తారు.

**తిరుమలలోని ప్రధాన ఉప విచారణ కార్యాలయాలు**

అంజనాద్రి నగర్ కాటేజస్ శేషాద్రి నగర్ కాటేజస్ శంఖుమిట్ట కాటేజస్ గరుడాద్రి నగర్ కాటేజస్ సుదర్శన, గోవర్ధన్, కల్యాణి సత్రాలు సప్తగిరి, రామ్ భగీచా, వరాహ స్వామి విశ్రాంతి గృహాలు కౌస్తుభం, పాంచజన్యం, నందకం విశ్రాంతి గృహాలు

**భక్తులు పాటించాల్సిన ముఖ్య నిబంధనలు**

గది పొందడానికి భక్తుడికి 21 సంవత్సరాలు నిండి ఉండాలి. ఒంటరి వ్యక్తులకు, అవివాహితులకు గదులు కేటాయించరు. ఒకసారి గది పొందిన వ్యక్తి, తిరిగి 30 రోజుల వరకు మరో గదిని పొందలేరు. కుటుంబం నుంచి ఒక వ్యక్తి మాత్రమే రిజిస్ట్రేషన్ క్యూలో నిలబడాలి. గదులు 24 గంటల కాలానికి మాత్రమే కేటాయిస్తారు. గడువు దాటితే 200 శాతం, 48 గంటలు దాటితే 400 శాతం అదనపు రుసుము వసూలు చేస్తారు. గదిని పొందిన భక్తుడే స్వయంగా ఖాళీ చేయాలి, లేదంటే కాషన్ డిపాజిట్ తిరిగి ఇవ్వబడదు. తమకు కేటాయించిన గదిని ఇతరులకు ఇవ్వడం నిషిద్ధం. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటారు.

**అర్ధరాత్రి నగ్నంగా వీధుల్లో పరుగెత్తి..**

## ఆపై చెరువులో దూకి

పరిధిలో జరిగిన ఈ ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని విజయనగరం జిల్లా దేవపల్లికి చెందిన వక్కులగడ్డి ఈశ్వర్‌రావు, అరుణ దంపతుల కుమార్తె తేజస్విని(25) బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేసేది. విధుల్లో తీవ్ర ఒత్తిడిని తట్టుకోలేక ఆరు నెలల క్రితం ఉద్యోగం మానేసి విశాఖపట్నం వెళ్లిపోయింది. రెండు నెలల క్రితం తల్లి అరుణతో కలిసి హైదరాబాద్‌కు వచ్చి పీర్జాదిగూడలోని శంకర్‌నగర్‌కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటోంది. తండ్రి విశాఖపట్నంలోనే ఉంటున్నారు. మరోచోట గదిని అద్దెకు తీసుకోవడానికి అరుణ, తేజస్విని కలిసి శుక్రవారం సాయంత్రం వరకు మియాపూర్‌లో గాలించారు. రాత్రి తిరిగి పీర్జాదిగూడకు వచ్చి పడుకున్నారు. అర్ధరాత్రి 2.30 గంటల సమయంలో నిద్రలేచిన తేజస్విని.. తల్లి ఉండే గదికి బయట నుంచి తాళం వేసింది. అనంతరం చేతిలో చీర పట్టుకుని నగ్నంగా వీధిలోకి వెళ్లి పరుగెత్తింది. మార్గం మధ్యలో స్థానిక బీరప్పగుడి వద్ద ఆగి మొక్కింది. మళ్లీ పరుగెడుతూ పీర్జాదిగూడలోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ దృశ్యాలు స్థానికంగా సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఉదయం నిద్రలేచిన తల్లి తలుపులకు తాళం వేసినట్లు గుర్తించి గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు వచ్చి తెరిచారు. కుమార్తె కోసం గాలించగా.. చెరువులో చనిపోయి కనిపించింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు హైడ్రా, డీఆర్ఎఫ్ బృందాల సాయంతో మృతదేహాన్ని బయటకు తీసి గాంధీ ఆసుపత్రికి తరలించారు. తన కుమార్తె తరచూ పీడకలలు వస్తున్నాయని చెప్పేదని, మానసిక సమస్యలతోనే ఆత్మహత్యకు పాల్పడిందని తల్లి మేడిపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. మృతురాలు ఫియర్ ఫోబియాతో బాధపడేదని పోలీసుల విచారణలో తేలింది.

**వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అనుచరుడి**

## భూ ఆక్రమణపై నిరసన

16 ఎకరాలకుపైగా రైతులకు పట్టాలను మంజూరు చేశారని చెప్పారు. మిగిలిన 31 ఎకరాలను వైకాపా ప్రభుత్వ హయాంలో 2023లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరుడు భైరవునిపాడుకు చెందిన జింకల వెంకటేశ్వర్లు ఆక్రమించుకున్నాడని, దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న తమ భూమిని బలవంతంగా లాక్కున్నట్లు తెలిపారు. అగ్రిమెంట్లపై సంతకాలు చేయించుకున్నారన్నారు. అనంతరం తెలంగాణకు చెందిన ఓ వ్యక్తికి రూ.4 కోట్లకు ఆ భూమిని విక్రయించి, రెవెన్యూ రికార్డుల్లోనూ అతని పేరు నమోదు చేయించారన్నారు. పొలాల వైపు కన్నెత్తి చూసినా అంతుచూస్తామని వైకాపా నాయకుడు బెదిరించారని తెలిపారు. అప్పట్లో రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. అధికారులు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని, గతంలో ఇక్కడ సాగు చేసుకుంటున్న రైతులు, భూమిలేని గిరిజనులకు పంచాలని వారు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్ చొరవ తీసుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు.

**ఫిఫా ప్రపంచకప్ ఫైనల్..**

## కేరళ, మణిపూర్ పాఠశాలలకు సెలవు

ప్రభుత్వం అంగీకరించింది. విద్యాశాఖ మంత్రి ఎన్.షంసుద్దీన్ సోషల్ మీడియాలో ఈ విషయాన్ని ప్రకటించారు. "ఇప్పుడు సంతోషమేనా పిల్లలూ?" అంటూ ఆయన పోస్టు చేశారు. మ్యాచ్ సమయంలో విద్యుత్తు అంతరాయం లేకూండా చూసుకుంటామని మంత్రి సన్నీ జోసెఫ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిరంతర విద్యుత్తు సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మరోవైపు.. మణిపూర్ ప్రభుత్వం కూడా సోమవారం రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ సెకండరీ ఎడ్యుకేషన్, సీబీఎస్ఈ, ఇతర బోర్డులకు అనుబంధంగా ఉన్న అన్ని పాఠశాలలతో పాటు ప్రభుత్వ, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు జులై 20న మూసివేయాలని పేర్కొంది. ప్రపంచకప్ ఫైనల్‌ను రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఆస్వాదించేందుకు సెలవు ప్రకటించినట్లు ప్రభుత్వం తెలిపింది.

**టీడీపీ పెద్దల జేబులు**

## నింపడానికే ఈ స్కామ్

కీలకమని భావించిన తమ ప్రభుత్వం, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల నిర్మాణంలో గణనీయమైన పురోగతి సాధించిందని జగన్ గుర్తుచేశారు. ఈ మూడు పోర్టులకు సంబంధించి భూసేకరణ, అన్ని రకాల చట్టబద్ధమైన అనుమతులు, ఆర్థిక వనరుల సమీకరణ వంటి అత్యంత క్లిష్టమైన పనులన్నీ తమ హయాంలోనే పూర్తయ్యాయని ఆయన వివరించారు. ప్రాజెక్టుల పూర్తి కోసం ఈపీసీ కాంట్రాక్టులను కూడా ఖరారు చేసి, 2024 జూన్ నాటికి నిర్మాణ పనుల్లో చెప్పుకోదగ్గ పురోగతిని సాధించామని తెలిపారు. ఇంత కష్టపడి ఒక రూపు తీసుకొచ్చిన పోర్టును ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం అప్పనంగా ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు.

**పోర్టుతో ముడిపడిన భారీ ప్రాజెక్టులు**

రామాయపట్నం పోర్టు వల్ల రాష్ట్రానికి అపారమైన ఆర్థిక ప్రయోజనాలు చేకూరనున్నాయని జగన్ తన పోస్టులో ప్రస్తావించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) సుమారు రూ.1 లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ పూర్తిగా రామాయపట్నం పోర్టుపైనే ఆధారపడి ఉందని తెలిపారు. ముడి చమురు దిగుమతికి ఈ పోర్టు కీలకం కానుందన్నారు. అలాగే, ఇండోసోల్ సోలార్ సంస్థ ఏర్పాటు చేయనున్న గిగా స్కేల్ తయారీ ప్లాంటుకు కూడా ఈ పోర్టే ఆధారం అని తెలిపారు. ముడిసరుకుల దిగుమతికి, తయారైన సోలార్ మాడ్యూళ్ల ఎగుమతికి ఈ డీప్ వాటర్ పోర్టు అత్యంత అవసరమని పేర్కొన్నారు. వీటితో పాటు, వైఎస్సార్ కడప జిల్లాలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నిర్మిస్తున్న ఉక్కు కర్మాగారానికి అవసరమైన ముడి ఇనుము, కోకింగ్ కోల్ వంటివి దిగుమతి చేసుకోవడానికి రామాయపట్నం పోర్టులో ఆ సంస్థ రెండు బెర్తులను అభివృద్ధి చేస్తోందని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టులన్నీ వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించడమే కాకుండా, రాష్ట్రానికి పన్నుల రూపంలో భారీ ఆదాయాన్ని సమకూరుస్తాయని జగన్ వివరించారు.

**రూ.3,500 కోట్ల నష్టానికి అమ్మకం**

ఇన్ని ఆర్థిక ప్రయోజనాలున్న రామాయపట్నం పోర్టును టీడీపీ ప్రభుత్వం ఓ భారీ స్కామ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తోందని జగన్ తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.4,929 కోట్లు ఖర్చు చేసి నిర్మిస్తున్న ఈ పోర్టును, కేవలం రూ.1,500 కోట్ల ముందస్తు చెల్లింపులకే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తోందని ఆయన విమర్శించారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు తీరని నష్టం వాటిల్లుతుందని, మిగిలిన రూ.3,500 కోట్లకు పైగా అప్పుల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే మోయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ పెద్దలకు నగదు ప్రవాహాలు సృష్టించడమే ఈ కుట్ర వెనుక ఉన్న అసలు లక్ష్యమని ఆయన ధ్వజమెత్తారు.

**72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు**

## సీఎం చంద్రబాబు అభినందనలు

దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణుల అసాధారణ ప్రతిభ మన సినిమాకు గొప్ప గర్వకారణంగా నిలిచిందని చంద్రబాబు కొనియాడారు. "కళ, సంస్కృతి, సినిమా మన అస్తిత్వానికి, వారసత్వానికి బలమైన మూలస్తంభాలు. తెలుగు సినిమా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తరతరాలకు స్ఫూర్తినివ్వాలి" అని ఆయన తన పోస్టులో ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అవార్డులు గెలుచుకున్న వారందరూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. తన పోస్ట్‌లో ప్రముఖ నటులు మమ్ముట్టి, యామీ గౌతమ్, కార్తీక్ ఆర్యన్, నిహారిక కొణిదెల, దర్శకుడు సుకుమార్‌లను ట్యాగ్ చేయడం విశేషం. దీంతో పాటు 'పుష్ప 2', 'కల్కి 2898 ఏడీ', 'లక్కీ భాస్కర్' వంటి ప్రతిష్ఠాత్మక చిత్రాల హ్యాష్‌ట్యాగ్‌లను కూడా జతచేశారు.

**నిరుద్యోగులను అడ్డుపెట్టుకుని**

## బీఆర్ఎస్ రాజకీయాలు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు నిరుద్యోగులను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. బీఆర్ఎస్ నిర్వహించింది యువ సంగ్రామ సదస్సు కాదని.. యువతను రెచ్చగొట్టే సదస్సు అని ఆక్షేపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. "తెలంగాణ ఉద్యమంలో యువతను రెచ్చగొట్టి అనేక మంది బలిదానాలకు కారణమయ్యారు. శనివారం నిర్వహించిన సదస్సులో యువతను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారు. వేదికపై వికృతంగా మాట్లాడుతున్న వాళ్లను కేటీఆర్ వారించకుండా చూస్తూ కూర్చున్నారు. మళ్లీ అధికారంలోకి రావాలన్న ఆలోచనతో విష బీజాలు నాటే ప్రయత్నం చేస్తున్నారు. మా ప్రభుత్వం 70వేల ఉద్యోగాలను భర్తీ చేసింది. పేపర్ లీక్‌లు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించి నియామకపత్రాలు అందజేశాం. అంగన్‌వాడీ, పోలీస్‌శాఖతో పాటు అనేక ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చాం.. భవిష్యత్తులో మరికొన్ని ఇస్తాం. రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే కేటీఆర్ డ్రామాలు ఆడుతున్నారు. పేపర్లు లీక్ చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది. నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వకుండా మోసం చేసిన చరిత్ర కేసీఆర్‌ది" అని ఆది శ్రీనివాస్ విమర్శించారు.

**సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు అబద్ధాలు: విజయరమణారావు**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పంటలు సమృద్ధిగా పండాయని ప్రభుత్వ విప్ సీహెచ్ విజయరమణారావు అన్నారు. రికార్డుస్థాయిలో పంటల దిగుబడి వస్తోందని చెప్పారు. సీఎం రేవంత్‌పై ఉద్దేశపూర్వకంగానే మాజీ మంత్రి హరీశ్‌రావు అనుచిత వ్యాఖ్యలతో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. "సబ్సిడీపై విత్తనాలు, వ్యవసాయ పరికరాలు అందిస్తున్నాం. రూ.2లక్షల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. వరి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చింది. మద్దతు ధరకు మార్క్‌ఫెడ్ ద్వారా మక్కలు కొనుగోలు చేశాం. ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉంది. వరికి బదులు ఆరుతడి పంటలు వేసుకోవాలని ప్రభుత్వం రైతులకు చెబుతోంది. రైతులకు ఉచితంగా ఎరువులు ఇస్తానని కేసీఆర్ మోసం చేశారు. రైతుబంధు ఇచ్చి మిగతా అన్ని రకాల సబ్సిడీలు ఎత్తేశారు" అని విజయరమణారావు ఆరోపించారు.

**జాతీయ పోలీస్ అకాడమీలో**

## లైంగిక వేధింపుల కలకలం

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజేంద్రనగర్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కలకలం రేగింది. ఏపీలోని ప్రకాశం జిల్లాకు చెందిన ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణారెడ్డి తనను వేధిస్తున్నారంటూ కర్ణాటకకు చెందిన ట్రైనీ మహిళా ఐపీఎస్ అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. "ఉదయ్ కృష్ణారెడ్డి అసభ్యకర మెసేజ్‌లు పంపాడు. నా ఫోన్ లాక్‌ని పాస్‌వర్డ్ చెప్పాలని బెదిరించాడు. గదిలో బంధించి జుట్టు పట్టుకుని దాడి చేశాడు. మెడకు కత్తిపెట్టి బెదిరించాడు. శారీరకంగా వేధించి అసభ్యకరంగా ప్రవర్తించాడు. అనుమతి లేకుండా ప్రైవేట్ వీడియోలు తీశాడు. ఆ వీడియోలను నా భర్తకు పంపిస్తానని బ్లాక్‌మెయిల్ చేశాడు" అని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పోలీసులు 74, 75, 77, 78, 79, 127(2), 115(2), 351(2), బీఎన్ఎస్, 66ఈ, 67ఏ ఐటీఏ యాక్ట్ 2008 సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


## 'వందేమాతరం' గేయాన్ని అవమానిస్తే.. మూడేళ్ల జైలు



**దిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ గేయం 'వందేమాతరం'ని అవమానించినా, ఆలపిస్తున్న సమయంలో ఆటంకం కలిగించినా ఇకపై చట్టరీత్యా నేరంగా పరిగణించనున్నారు. ఈ మేరకు పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా తొలిరోజే (సోమవారం) ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. 'ది ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్ టు నేషనల్ ఆనర్ (సవరణ)-2026' బిల్లును కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రవేశపెట్టే అవకాశం ఉంది. 1971 నాటి చట్టం ప్రకారం జాతీయ చిహ్నాలతోపాటు జాతీయ జెండా, రాజ్యాంగం, జాతీయ గీతాన్ని అవమానపరచడం చట్టరీత్యా నేరం. దీనికి గరిష్ఠంగా మూడేళ్ల వరకు జైలు శిక్ష పడొచ్చు. తాజాగా ఆ చట్టానికి సవరణ చేయడం ద్వారా ఆ జాబితాలో 'వందేమాతరం' గేయాన్ని చేర్చనున్నారు. ఈ గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గతేడాది నవంబర్ 7 నుంచి ఏడాది పాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వందేమాతరానికి.. జాతీయ గీతం 'జన గణ మన'తో సమాన హోదా కల్పించేందుకు ప్రభుత్వం ఈ బిల్లు తీసుకొస్తోంది. ఈ గేయాన్ని బంకించంద్ర ఛటర్జీ రచించారు. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది.

**వివాదాస్పద వ్యాఖ్యలు..**

## ఇమ్రాన్ సోదరికి పాక్ సమన్లు



**లాహోర్, విశ్వం వాయిస్ న్యూస్ :** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సోదరి నోరీన్ నియాజీకి అక్కడి ప్రభుత్వం సమన్లు జారీ చేసింది. దేశ ప్రతిష్ఠను దిగజార్చేలా ఇంటర్వ్యూలో మాట్లాడటంతోపాటు, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు అక్కడి సైబర్ నేరాల నిరోధక సంస్థ నోటీసులు ఇచ్చింది. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నియాజీ.. అసత్య, అభ్యంతరకరమైన, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని ఆక్షేపించింది. పూర్తి ఆధారాలతో సోమవారం విచారణకు హాజరు కావాలని తెలిపింది. నోరీన్ నియాజీకి సంబంధించిన ఓ ఇంటర్వ్యూ ఇటీవల అక్కడ వైరల్‌గా మారింది. మే 2025లో భారత్- పాక్ మధ్య సైనిక ఘర్షణలో (ఆపరేషన్ సిందూర్) ప్రత్యర్థిని పాకిస్థాన్ నిలువరించలేకపోయిందని ఆమె వ్యాఖ్యానించారు. అంతేకాకుండా పాకిస్థాన్ సైనికాధికారులు, భారత ప్రధాని నరేంద్ర మోదీతో కుమ్మక్కయిపోయారని విమర్శించారు. మరోవైపు ఇజ్రాయెల్, పాకిస్థాన్ సంబంధాలపైనా ఆమె అభ్యంతరకర వ్యాఖ్యల చేశారు. పలు దేశాలు ఇప్పటికీ ఇజ్రాయెల్‌ను ఓ దేశంగా గుర్తించడం లేదు. దౌత్య సంబంధాలు నెలకొల్పడం లేదు. ఆ జాబితాలో ఉన్న పాకిస్థాన్.. ఇటీవల ఇజ్రాయెల్‌ను దేశంగా గుర్తించే దిశగా అడుగులు వేస్తుండడం కూడా ఇరు దేశాల మధ్య సంఘర్షణ తీవ్రతరం కాకపోవడానికి కారణమని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన అక్కడి నేషనల్ సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ.. నిరాధార వ్యాఖ్యలు చేసి, ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే తీవ్ర చర్యలు ఉంటాయని ఆమెను హెచ్చరించింది. పూర్తి ఆధారాలతో విచారణకు హాజరు కావాలని కోరింది.

## ఎడిటర్ వాయిస్

# రాజకీయ జిల్లాలో వైసీపీ వీక్ అవుతుందా?

ఉమ్మడి విశాఖ జిల్లాలో చూసినా లేక అనకాపల్లి జిల్లాగా ఏర్పడిన తరువాత చూసినా రాజకీయ చైతన్యం అంతా అనకాపల్లి చుట్టూనే ఉంటూ వస్తోంది. ఎంతో మంది దిగ్గజ నేతలు అనకాపల్లి నుంచి ఎమ్మెల్యేలుగా ఎంపీగా పోటీ చేశారు. అంతే కాదు జాతీయ స్థాయి నాయకుల సభలు సమావేశాలు రాజకీయ చర్చలు అన్నీ కూడా అనకాపల్లి కేంద్రంగానే సాగుతూ వచ్చాయి. మొదటి నుంచి కూడా రాజకీయ జిల్లాగా అనకాపల్లికి ఎంతో పేరు ఉంది. అలాంటి రాజకీయ ఖిల్లా అయిన అనకాపల్లిలో వైసీపీ వీక్ గా ఉంది అన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

**గట్టి నేతల కరవు :** అనకాపల్లి అంటేనే నాయకుల కేంద్రంగా చెబుతారు. అక్కడ నుంచే నాయకులు ఎంతో మంది తయారు అయ్యారు. ఎంపీలు ఎమ్మెల్యేలు మంత్రులు అయ్యారు. అలాంటి అనకాపల్లిలో ఇపుడు వైసీపీకి గట్టి నాయకుల కొరత పట్టి పీడిస్తోంది. సీనియర్ నేతలు అయితే పెద్దగా లేకపోవడం వల్ల వ్యూహాల లేమితో సతమతం అవుతోంది అని అంటున్నారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ వైసీపీ పుట్టుక నుంచి ఉంటూ ఆ పార్టీని బలోపేతం చేశారు. అయితే ఆయన 2014 ఎన్నికల తరువాత తప్పుకున్నారు. ప్రస్తుతం ఆయన జనసేన ఎమ్మెల్యేగా ఉన్నారు. దాంతో ఆ పార్టీని పటిష్టం చేసే పనిలో సీరియస్ గా పనిచేస్తున్నారు. అలాగే మరో సీనియర్ నేత మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కూడా వైసీపీ నుంచి వెళ్ళిపోయారు. ఆయన టీడీపీలో కొనసాగుతున్నారు. తన కుమారుడు రాజకీయ భవిష్యత్తు కోసం ఆయన వైసీపీ కంటే టీడీపీ బెటర్ అని ఈ వైపునకు వచ్చేశారు అని చెబుతారు.

**సైలెంట్ మోడ్ లో అంతా :** ఇక వైసీపీలో ఉన్న నాయకులు చూస్తే వారంతా సైలెంట్ మోడ్ లో ఉంటున్నారు. 2019 నుంచి 2024 దాకా అనకాపల్లి ఎంపీగా పనిచేసిన భీశెట్టి సత్యవతి పార్టీ యాక్టివిటీస్ లో పెద్దగా కనిపించడంలేదు. ఆమెకు పార్టీలో పదవులు వైసీపీ అధినాయకత్వం ఇచ్చినా కూడా ఎందుకో చురుకుగా వ్యవహరించడంలేదు అని అంటున్నారు. అలాగే 2024 ఎన్నికల్లో అనకాపల్లి నుంచి వైసీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన బూడి ముత్యాలనాయుడు కూడా గతంలో మాదిరిగా ఇపుడు యాక్టివ్ గా లేరు. ఆయన మాడుగుల నియోజకవర్గానికే పరిమితం అయిపోయారు. అక్కడ కూడా ఆయన జోరు నెమ్మదించింది అని అంటున్నారు. పాయకరావు పేట నుంచి రాజ్యసభ సభ్యుడిగా గొల్ల బాబూరావు ఉన్నా ఆయన కూడా పెద్దగా దూకుడు చేయడం లేదని అంటున్నారు. దాంతో అనకాపల్లి జిల్లా కేంద్రంగా వైసీపీ రాజకీయం అంతా పూర్వ పక్షంగా సాగుతోంది అన్న విమర్శలు ఉన్నాయని చెబుతున్నారు.

**కూటమిని ఎదుర్కోవాలంటే :** ఇక మూడు పార్టీలతో కూటమి పటిష్టంగా ఉంది. అలాంటి కూటమిని ఎదుర్కోవాలీ అంటే వైసీపీ ఎంతగానో శ్రమించాల్సి వస్తోంది. బీజేపీ నుంచి అనకాపల్లి ఎంపీగా ఉన్న సీఎం రమేష్ కి సొంతంగా అంగబలం అర్థబలం ఉన్నాయి. ఆయన రాయలసీమ నుంచి వచ్చినా అనకాపల్లిలో తనకంటూ ప్రత్యేక రాజకీయ స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అదే విధంగా జనసేన కూడా తన పలుకుబడిని విస్తరించుకుంటోంది. టీడీపీకి లెక్కలేనంత మంది నాయకులు ఉన్నారు. వారిని ఢీ కొట్టాలంటే వైసీపీకి బలం సరిపోవడం లేదని అంటున్నారు. ఈ విషయంలో వైసీపీ కాయ కల్ప చికిత్స చేయాల్సిందే అని అంటున్నారు. ఉన్న నాయకులను యాక్టివ్ మోడ్ లో ఉంచడంతో పాటు ఇతర పార్టీల నేతలను ఆకట్టుకోవడం ద్వారా రాజకీయ జిల్లాలో బలమైన స్వరాన్ని వినిపించగలదని అంటున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

## క్రైమ్ వాయిస్

## విశాఖలో ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురు మృతి




**విశాఖ, విశ్వం వాయిస్ న్యూస్ :** విశాఖ జిల్లా పెందుర్తి-ఆనందపురం జాతీయ రహదారిపై గండిగుండ వద్ద ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న కారు ముందున్న లారీని ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడగా.. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పల్నాడు జిల్లా ఈపూరు మండలం ఇనుమెళ్లకు చెందిన పాలగాని రామాంజినేయులు, షేక్ మీరావలి, మందపాటి చంద్రశేఖర్ అతని కుమారుడు మందపాటి భవానీశంకర్, నరసరావుపేటకు చెందిన కారు డ్రైవర్ శ్రీను.. శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో విశాఖపట్నం జిల్లా ఆనందపురం వద్దకు రాగానే వీరు ప్రయాణిస్తున్న కారు ఓవర్‌టేక్ చేయబోయి లారీని డీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. అందులో ప్రయాణిస్తున్న కు చెందిన పాలగాని రామాంజినేయులు(51), షేక్ మీరావలి(56), మందపాటి భవానీశంకర్ (11), డ్రైవర్ శ్రీను అక్కడికక్కడే మృతి చెందారు. మందపాటి చంద్రశేఖర్ భీమిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చంద్రశేఖర్ పల్నాడు జిల్లా నరసరావుపేటలోని అమూల్య నర్సింగ్ హోమ్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నట్టు సమాచారం.

**రోడ్డు ప్రమాదంపై హోం మంత్రి అనిత దిగ్భ్రాంతి**

గండిగుండ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందడం పట్ల హోం మంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై విశాఖ జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రుడు చంద్రశేఖర్‌కు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

## భర్తకు 'మత్తు' కలిపిన పాలిచ్చి.. దుప్పట్లో పాము వదిలింది



**మేరఠ్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరఠ్‌లో భార్య చేతిలో ఓ భర్త భయానక హత్యకు గురయ్యారు. స్థానిక హస్తినాపుర్‌లో భార్య దామిని (30)తో కలిసి 'కృష్ణ కిడ్స్ ప్లే స్కూలు' నడుపుతున్న అతుల్ పన్వర్ (35) శుక్రవారం ఉదయం అనుమానాస్పద స్థితిలో తన పడకగదిలో శవంగా కనిపించారు. 24 గంటల్లో ఈ కేసును ఛేదించిన పోలీసులు దామినితోపాటు కుట్రలో ఆమెకు సహకరించిన ప్రియుడిని, పాములను ఆడించే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. అతుల్, దామిని ఏడేళ్ల క్రితం ప్రేమపెళ్లి చేసుకున్నారు. ఈ దంపతులకు ఆరేళ్ల కుమారుడు ఉన్నాడు. 150 మంది పిల్లలున్న ప్లే స్కూలు వ్యాన్ డ్రైవరు తుషార్‌తో దామినికి వివాహేతర సంబంధం ఏర్పడింది. ఇద్దరూ కలిసి అతుల్‌ను అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నారు. గురువారం రాత్రి అతుల్ తాగే పాలలో దామిని అధిక మోతాదులో నిద్రమాత్రలు కలిపింది. అతడు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాక.. ముందే సిద్ధం చేసుకున్న విషపూరిత సర్పాన్ని అతుల్ దుప్పట్లో వదిలారు. శుక్రవారం ఉదయం అతుల్‌ను పాము కాటేసిందని కుటుంబసభ్యులకు దామిని చెప్పగా.. హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దామినిపై అనుమానం వచ్చిన బాధితుడి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దామిని ఫోను కాల్‌డేటా పరిశీలించడంతో గుట్టు రట్టయింది. అతుల్ పేరిట ఉన్న రూ.20 లక్షల బీమా పాలసీపైనా నిందితులు కన్నేశారు. గతంలోనూ అతుల్‌ను కారుతో ఢీకొట్టి చంపడానికి తుషార్ ప్రయత్నించినట్లు తేలింది.

## తిరుమల రెండో ఘాట్ రోడ్‌లో కారు బోల్తా..



**భారీగా ట్రాఫిక్ జామ్**

**తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమల రెండో ఘాట్ రోడ్డులో ఆదివారం ఉదయం కారు బోల్తా పడింది. తిరుపతి నుంచి కారులో హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు భక్తులు తిరుమలకు బయల్దేరారు. రెండో ఘాట్‌రోడ్డులోని లింక్ రోడ్డుకు సమీపంలో కారు అదుపుతప్పి రక్షణ గోడను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు భక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఘాట్ రోడ్డు భద్రతా సిబ్బంది అక్కడికి చేరుకుని కారును పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

**అల్ప్రాజోలం తయారీ..**

## 12 మందిని అరెస్ట్ చేసిన ఈగల్ ఫోర్స్

**భూత్పూర్, విశ్వం వాయిస్ న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లో ఈగల్ ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. కోళ్ల ఫారంలో నిర్వహిస్తున్న అల్ప్రాజోలం తయారీ యూనిట్ గుట్టురట్టు చేశారు. ఈ వ్యవహారంలో 12 మందిని అరెస్ట్ చేయగా.. 23 మంది పరారీలో ఉన్నారు. ప్రధాన నిందితుడిని జయప్రకాశ్ గౌడ్‌గా గుర్తించారు. నిందితుడు గతంలో బోయిన్‌పల్లిలోని మేధా స్కూల్‌లో అల్ప్రాజోలం తయారీ కేసులో అరెస్టయ్యాడు. బెయిల్‌పై విడుదలై స్వగ్రామంలో మళ్లీ తయారీ యూనిట్ ఏర్పాటు చేశాడు. జయప్రకాశ్‌పై ఈగల్ ఫోర్స్ పోలీసులు నిఘా పెట్టి నేడు అరెస్ట్ చేశారు.

## విహారయాత్రలో విషాదం..

**సముద్రంలో మునిగి ఇద్దరి మృతి, ఒకరు గల్లంతు**

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సముద్ర స్నానానికి దిగి ఇద్దరు మృతి చెందగా, మరొకరు గల్లంతయ్యారు. ఈ ఘటన డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు సముద్రం తీరం వద్ద చోటుచేసుకుంది. అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన 9 మంది యువకులు ఆదివారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి ఓడలరేవు సముద్ర తీరానికి విహారయాత్రకు వెళ్లారు. వీరంతా సముద్రంలో స్నానాలకు దిగగా, వారిలో ముగ్గురు గల్లంతయ్యారు. దీంతో గాలింపు చేపట్టి అరవింద్ (23), శ్రీరామ్ (17) మృతదేహాలను వెలికితీశారు. మరో యువకుడు మంచాల సాయి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. వీరంతా హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తూ స్వగ్రామానికి వచ్చినట్లు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.



# విశ్వం వాయిస్

అవినీతిపై - అక్షర సమరం...

VISWAMVOICE TELUGU DAILY

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్లు




సోమవారం, 20 జూలై, 2026

4

www.viswamvoice.com

సత్యం • సమగ్రం • సమాజ బాధ్యత   www.viswamvoice.com



### ఏపీలో మళ్లీ కరోనా కలకలం..

# నెల్లూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో కొత్త కేసులు

**క్యాన్సర్ చికిత్స పొందుతున్న బాలుడికి, డయాలసిస్ చేయించుకుంటున్న బాలికకు పాజిటివ్**

**వారి కుటుంబ సభ్యులకు నిర్వహించిన పరీక్షల్లో నెగటివ్ - ఆందోళన వద్దని చెబుతున్న ఆరోగ్య శాఖ అధికారులు**

**విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వైరస్ కేసులు మళ్లీ స్వల్పంగా పెరుగుతున్నాయి. తాజాగా నెల్లూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో రెండు కొత్త కేసులు వెలుగులోకి రావడం కొంత ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఇద్దరు చిన్నారులకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివరాల్లోకి వెళ్తే, నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం నిడిగుంటపాలెంకు చెందిన మూడేళ్ల బాలుడు క్యాన్సర్ చికిత్స నిమిత్తం పుదుచ్చేరిలో ఉండగా, అతనికి కరోనా సోకినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కాగా, బాలుడి కుటుంబ సభ్యులకు, సమీప బంధువులకు నిర్వహించిన పరీక్షల్లో నెగటివ్ అని తేలింది. మరోవైపు, ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం రోలపాడుకు చెందిన 13 ఏళ్ల బాలిక కిడ్నీ సంబంధిత సమస్యలతో విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో డయాలసిస్ చేయించుకుంటోంది. జ్వరం, ఇతర లక్షణాలు కనిపించడంతో వైద్యులు పరీక్షలు నిర్వహించగా, ఆమెకు కోవిడ్ పాజిటివ్‌గా తేలింది. దీంతో బాలికను వెంటనే ఐసోలేషన్ వార్డుకు తరలించారు. ఆమె కుటుంబ సభ్యులకు నిర్వహించిన పరీక్షల్లో కూడా నెగటివ్ అని నిర్ధారణ అయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 26 నుంచి జులై 16 మధ్య కాలంలో మొత్తం 12 కోవిడ్ కేసులు, నాలుగు మరణాలు నమోదయ్యాయి. కడప జిల్లాలో అత్యధికంగా 8 కేసులు నమోదు కాగా, గుంటూరులో రెండు, విశాఖపట్నం, కాకినాడ జిల్లాల్లో




ఒక్కొక్కటి చొప్పున కేసులు వెలుగు చూశాయి. మరణించిన వారంతా రక్తపోటు, మధుమేహం, కిడ్నీ వ్యాధుల వంటి ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారేనని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతానికి కేసుల వ్యాప్తి తీవ్రంగా లేనందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది.

### లిస్టు రెడీ.. ఆ ఎమ్మెల్యేలు సర్దుకోవాల్సిందే..

# డిసైడ్ అయిన చంద్రబాబు



కట్టుతప్పిన ఎమ్మెల్యేల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు. రెండేళ్లుగా ఎమ్మెల్యేల పనితీరుపై దిశానిర్దేశం చేస్తున్నా కొందరు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, ఇకపై అటువంటి వారిని ఎంత మాత్రం ఉపేక్షించే పరిస్థితి లేదని సీఎం స్పష్టం చేస్తున్నారు. పార్టీ ముఖ్యనేతలతో ఈ విషయమై తన అంతరంగాన్ని సీఎం బయటపెట్టడంతో టీడీపీ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది. కొందరు ఎమ్మెల్యేలు ఎన్నిసార్లు చెప్పినా పనితీరు మార్చుకోవడం లేదని, దాంతో వారిని వదిలించుకోవడమే మేలు అన్న నిర్ణయానికి చంద్రబాబు వచ్చారని సీనియర్లు చెబుతున్నారు. కొత్తగా ఎన్నికైన వారితోపాటు కొందరు సీనియర్ల పనితీరు నిరాశజనకంగా ఉందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఆయా ఎమ్మెల్యేలకు చెప్పినా వారు మారడం లేదన్నట్లు అధినేత భావిస్తున్నారు. వాళ్లతో పాటే అందరినీ ముంచేస్తారని ఆందోళన చెందుతున్న చంద్రబాబు 2029 ఎన్నికలకు 1999 ఫార్ములా తీసుకువస్తానని తాజాగా జరిగిన ఎంపీల సమావేశంలో స్పష్టం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. పార్లమెంటరీ పార్టీ సమావేశం సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరుపై చర్చ జరిగిందని, కొందరు ఎమ్మెల్యేలు తమ మాట వినడం లేదని సీనియర్ ఎంపీలు చెప్పగా సీఎం ఘాటుగా స్పందించినట్లు చెబుతున్నారు. పార్టీకి మంచి జరిగేలా అందరూ నడుచుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి మొహమాటలకు తావు లేదని చంద్రబాబు వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు. పార్టీకి నష్టం చేస్తున్న వారికి ఇప్పటికే పలుమార్లు హెచ్చరించామని, ఇకపై అటువంటి మాటలు ఉండవని సీఎం తేల్చిచెప్పారని అంటున్నారు. దీంతో పార్టీలో వివాదాలు, విమర్శలు ఎదుర్కొంటున్న పలువురు ఎమ్మెల్యేలకు కౌంట్ డౌన్ మొదలైనట్లేనని వ్యాఖ్యానిస్తున్నారు. ఇకపై వారికి ఎటువంటి అవకాశం ఇవ్వమని చెప్పడం ద్వారా పార్టీలో ప్రభుత్వంలో ఆయా ఎమ్మెల్యేల ప్రాధాన్యం తగ్గించడమే కాకుండా వారిస్థానంలో ప్రత్యామ్నాయ నేతలను ప్రోత్సహించే పరిస్థితి ఉందని చెబుతున్నారు. సీఎం స్పష్టమైన హెచ్చరికలతో ఈ అసెంబ్లీతో మాజీ అయ్యే ఎమ్మెల్యేలు ఎవరెవరు అంటూ అంతర్గతంగా విస్తృత చర్చ జరుగుతోంది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి 135 మంది ఎమ్మెల్యేలు ఉండగా, సుమారు 50 మంది వరకు ఎమ్మెల్యేల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతృప్తిగా లేరని అంటున్నారు. అయితే వీరిలో సగం మంది పనితీరు మెరుగుపరుచుకునే క్రమంలో కాస్త పురోగతి సాధిస్తున్నారని, అధిష్టానం ఆదేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. కానీ దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు మాత్రం తామే హైకమాండ్ అన్నట్లు నడుచుకుంటూ పార్టీకి ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారని సీఎం వద్ద సమాచారం ఉందని చెబుతున్నారు. వీరిని మార్చుకుంటే వచ్చే ఎన్నికల్లో తమ పుట్టి మునిగిపోతుందని సీఎం స్వయంగా వ్యాఖ్యానించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోందని అంటున్నారు. దీంతో టీడీపీలో దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు తట్టబుట్టా సర్దుకోవాల్సిందేనని టాక్ వినిపిస్తోంది.

### 'ఇథనాల్ కలిపిన పెట్రోల్' పై

# సీనియర్ నటుడు నరేశ్ సంచలన ట్వీట్

**తన స్నేహితుడి కారుకు వాల్వ్ మార్చడానికి రూ.3.5 లక్షలు ఖర్చయిందని వెల్లడి**

**తాను లీటరు రూ.165 పెట్టి హై-ఆక్టేన్ పెట్రోల్ వాడుతున్నానని వివరణ**

**ఈ విధానం బీజేపీకి రెడ్ సిగ్నల్ లాంటిదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిక**

**బ్రెజిల్ తరహాలో దశలవారీగా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్న**



**విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ విధానంపై టాలీవుడ్ సీనియర్ నటుడు నరేశ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల సామాన్యుల నుంచి ఖరీదైన కార్లు వాడే వారి వరకు అందరూ తీవ్రంగా నష్టపోతున్నారని, వాహనాల ఇంజిన్లకు ఇది 'గుండెపోటు'లా పరిణమించిందని ఆయన విమర్శించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆయన పెట్టిన పోస్ట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. "నేను దేశ వ్యతిరేకిని కాదు. కానీ, ప్రభుత్వం తీసుకొచ్చిన ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ విధానం బైక్ వినియోగదారుల నుంచి ఖరీదైన కార్లు వాడే వారి వరకు అందరికీ గుండెపోటు తెప్పిస్తోంది. బీజేపీకి బలమైన సానుభూతిపరుడైన నా స్నేహితుడు ఇటీవల టయోటా క్యామ్రీ కారు కొన్నాడు. ఇథనాల్ పెట్రోల్ వాడటం వల్ల దాని ఇంజిన్ వాల్వులు దెబ్బతిన్నాయి. వాటిని మార్చడానికి అతనికి రూ.3.5 లక్షలు ఖర్చయింది. ఇదే పరిస్థితి నేను కొత్తగా కొన్న పోర్షే పనమెరా కారుకు వస్తే, సుమారు రూ.12 లక్షల వరకు ఖర్చవుతుంది. ఈ నష్టం భరించలేక, నేను ఇప్పుడు లీటరు రూ.165 చొప్పున విక్రయించే హై-ఆక్టేన్ 100 పెట్రోల్‌ను వాడాల్సి వస్తోంది. నా పరిస్థితే ఇలా ఉంటే, ఇక సామాన్యులు, బైక్‌లు వాడే వారి సంగతేంటి? ఇది నిజంగా ఒక పీడకల. ఒక బీజేపీ మాజీ నాయకుడిగా నాకు తెలుసు, పార్టీకి బలమైన థింక్ ట్యాంక్ ఉంది. ప్లాన్-ఎ, బి, సి అంటూ పక్కాగా ముందుకెళతారు. కానీ పర్యావరణాన్ని కాపాడటం కోసం కోట్లాది మంది ప్రజల జేబులకు చిల్లు పెట్టే ఈ నిర్ణయం చాలా హడావుడిగా, తీవ్రంగా తీసుకున్నట్లు అనిపిస్తోంది. వచ్చే ఎన్నికలకు ఇంకా రెండేళ్లే సమయం ఉంది. గత ఎన్నికల ఫలితాల్లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు కావడమే ఒక సంకేతం. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఇథనాల్ విధానం బీజేపీకి కచ్చితంగా ఒక రెడ్ సిగ్నల్. బ్రెజిల్ వంటి చిన్న దేశాలు దశలవారీగా ఇథనాల్‌ను అమలు చేసి విజయం సాధించాయి. మన ప్రభుత్వం ఎందుకు ఇంత తొందరపడుతోంది? ఇదే నా ఆందోళన. కేవలం చెబుతున్నానంతే" అంటూ నరేశ్ ట్వీట్ చేశారు.

### వ్యక్తిత్వ హననం కట్టడికి

# పార్లమెంట్‌లో చట్టం తేవాలి


**తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు**




**దిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని.. కట్టడికి చట్టం కూడా తేవాలని కేంద్రాన్ని కోరినట్లు తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. మ్యూల్ అకౌంట్లు, షెల్ కంపెనీలు, ఆన్‌లైన్ సైబర్ మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. సైబర్ మోసాలతో ప్రజలు పొదుపు సొమ్మును భారీగా కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష భేటీకి హాజరైన తర్వాత లావు శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడారు. "తెదేపా తరఫున పలు జాతీయ, రాష్ట్ర అంశాలను అఖిలపక్ష భేటీలో ప్రస్తావించాం. దేశంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నదుల అనుసంధానంపై జాతీయ స్థాయిలో చర్చ జరపాలని విజ్ఞప్తి చేశాం. గోదావరి-పెన్నా అనుసంధాన ప్రాజెక్టును వేగవంతం చేయాలని, ఆక్వా రైతులకు ఫీడ్ వ్యయం తగ్గించే చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరాం. పశ్చిమాసియా సంక్షోభంతో ఆక్వా ఫీడ్ ముడిసరకు ధరలు పెరిగాయి. పొగాకు రైతులు ధరల పతనంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని కోరాం. పోలవరం తొలి దశను 2027 మార్చి నాటికి పూర్తి చేయడమే ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పాం. 36 సాగునీటి ప్రాజెక్టులను 2029లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.60 వేల కోట్ల కేంద్ర సహకారం కోరాం. ఈసారి మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రతిపక్షాలు కూడా మద్దతు ఇస్తాయని భావిస్తున్నాం. అమరావతి అభివృద్ధిని అడ్డుకునేందుకు వైకాపా ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు మద్దతుగా ఉన్నారు. మతం, కులం పేరుతో హింసకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

# అరుదైన గౌరవం.. అయోధ్య రామాలయానికి కానుకగా బొబ్బిలి వీణ!


ఉత్తరాంధ్ర సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిన బొబ్బిలి వీణకు అరుదైన గౌరవం లభించింది. అయోధ్య శ్రీరామ మందిరాన్ని అలంకరించనున్న ఈ వీణను బొబ్బిలి శిల్పి సర్వసిద్ధి గంగాధరాచారి రెండున్నర సంవత్సరాలు శ్రమించి రూపొందించారు. మరుగున పడుతున్న కళకు తిరిగి జీవం పోస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. ఉత్తరాంధ్ర సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిన బొబ్బిలి వీణకు మరో విశిష్ట గౌరవం దక్కనుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ సంప్రదాయ సంగీత వాయిద్యం త్వరలో అయోధ్యలోని శ్రీరామ మందిరాన్ని అలంకరించనుంది. బొబ్బిలి ప్రాంతానికి చెందిన కళాకారుల నైపుణ్యానికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా రూపొందించిన వీణను రామాలయానికి అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ వీణను బొబ్బిలికి చెందిన ప్రముఖ శిల్పి సర్వసిద్ధి గంగాధరాచారి సంప్రదాయ







పద్ధతిలో రూపొందించారు. ఒకే చెక్క ముక్కతో అత్యంత నైపుణ్యంతో చెక్కిన ఈ వీణ తయారీకి దాదాపు రెండున్నర సంవత్సరాల సమయం పట్టింది. వీణ నిర్మాణంలో నాణ్యతతో పాటు సాంప్రదాయ శిల్పకళకు ప్రాధాన్యం ఇచ్చారు. రోజ్‌వుడ్‌తో రూపొందించిన ఈ వీణలో 24 ఫ్రెట్లు అమర్చగా, దీని బరువు సుమారు 55 కిలోలు ఉంటుంది. బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన చొరవతో ఈ ప్రత్యేక వీణను అయోధ్య రామాలయానికి బహూకరించేందుకు చర్యలు చేపట్టారు. ఆలయ అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన అనుమతులు కూడా పొందినట్లు తెలుస్తోంది. ఈ వీణను రామాలయంలో ప్రతిష్ఠించడం ద్వారా ఉత్తరాంధ్ర కళా సంపదకు జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభిస్తుందని స్థానిక కళాకారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన బొబ్బిలి వీణకు ఇప్పటికే భౌగోళిక గుర్తింపు లభించింది. అయినప్పటికీ ఈ కళను కొనసాగిస్తున్న కళాకారుల సంఖ్య క్రమంగా తగ్గిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. అయోధ్య వంటి ఆధ్యాత్మిక క్షేత్రంలో బొబ్బిలి వీణకు స్థానం దక్కడం వల్ల ఈ కళ పై దేశవ్యాప్తంగా ఆసక్తి పెరిగే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇది కేవలం ఒక సంగీత వాయిద్యం రామాలయానికి చేరడం మాత్రమే కాకుండా, ఉత్తరాంధ్ర కళా వైభవం దేశానికి పరిచయం అవుతున్న చారిత్రక ఘట్టంగా పలువురు భావిస్తున్నారు.

# బీబీ సకీనా చరిత్ర ఇస్లాంకు మార్గదర్శకం : సర్కార్ అలీ

## అశ్రునయనాలతో బీబీ సకీనా షహాదత్ నిర్వహణ - మాతం మధ్య పురవీధుల్లో అలం ఊరేగింపు



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇమామ్ హుస్సేన్ కుమార్తె బీబీ సకీనా షహాదత్ (వర్ధంతి) సందర్భంగా అమలాపురంలోని గొల్లగూడెం బీబీ సకీనా పీర్ల పంజా వద్ద ఆదివారం భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ నుంచి విచ్చేసిన మౌలానా సర్కార్ అలీ షన్స్ మాట్లాడుతూ, కర్బలా పుణ్యభూమిలో ఇమామ్ హుస్సేన్ కుటుంబ సభ్యులపై జరిగిన ఘటనలను వివరించారు. నాలుగేళ్ల చిన్నారి బీబీ సకీనాను కర్బలా (ఇరాక్) నుంచి షామ్ (ప్రస్తుత సిరియా)కు యాజిద్ సైన్యం తీసుకెళ్లిందని, అక్కడ జిందాన్ కారాగారంలో తండ్రి ఇమామ్ హుస్సేన్‌ను తలుచుకుంటూ నీరు లేక అలమటిస్తూ ఆమె ప్రాణాలు విడిచిందని తెలిపారు. అనంతరం షియా ముస్లింలు గుండెలు బాదుకుంటూ ఇమామ్ హుస్సేన్ కుటుంబ సభ్యులకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు కమిటీ ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేశారు. తొలుత మజ్లిస్ నిర్వహించగా, భక్తులు భావోద్వేగానికి గురయ్యారు. ఆ తరువాత గొల్లగూడెం నుంచి ముస్లిం వీధి, హైస్కూల్ సెంటర్ మీదుగా హజ్రత్ అబ్బాస్ అలంను మాతం మధ్య భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో షియా, సున్నీ ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొని షహాదత్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రొట్టెలు, పాల పంపిణీ**

మహమ్మద్ ప్రవక్త మనవడు ఇమామ్ హుస్సేన్ కుమార్తె బీబీ సకీనా షహాదత్ సందర్భంగా ఆదివారం నిర్వహించిన మజ్లిస్ కార్యక్రమాలకు హాజరైన షియా ముస్లింలకు కోనసీమ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. మాతం ఊరేగింపులో పాల్గొన్న ముస్లిం సోదరులకు ఆహారాన్ని అందజేసి సంఘీభావాన్ని ప్రకటిస్తూ బీబీ సకీనాకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మొహమ్మద్ ఆజం, అధ్యక్షుడు మొహమ్మద్ బషీర్, హమీద్, రాజేష్, ఫిరోజ్, అలీషా, ఖాదరవల్లి, షరీఫ్, మున్వర్, సాజిద్ హజారి, షబ్బీర్, మొయినుద్దీన్, జి.ఎం. ఖాన్, నిజాముద్దీన్, ఎస్. లాల్, భాషా జాన్, కరీముల్లా బాబా, రఫీ, అన్వర్ రాజా, కాజా బాబు, ఖాదర్ జిలాని, వఫా అబ్బాస్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### సత్తెమ్మ తల్లి ఆలయంలో

# ఆషాడ మాస పూజలు



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ముమ్మిడివరం మండలంలోని సి.హెచ్. గున్నేపల్లి సత్తెమ్మతల్లి అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా ఆదివారం ప్రత్యేక అలంకరణలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. దాతలు వీరబాబు, హనుమంతరావుల ఆర్థిక సహాయంతో భక్తులకు ఉచిత ప్రసాద వితరణ చేపట్టారు. ఉత్సవాల సందర్భంగా జిల్లా నలు మూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# నాణ్యత ప్రమాణాలతో పుష్కర పనులు

### ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ముమ్మిడివరం మండలం, గేదెల్లంక ఉత్తరవాహిని త్రివేణి సంగమం పుష్కర ఘాట్, రహదారి అభివృద్ధి పనులను ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ఆదివారం కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. అభివృద్ధి పనుల ప్రగతిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. పుష్కర పనులను నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు గుత్తుల సాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగస్టు 1న భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి మోడీ శ్రీకారం



ఎట్టకేలకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి డేట్ ఫిక్స్ అయింది. ఆగస్ట్ 1వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ ఈ ప్రతిష్టాత్మకమైన ఎయిర్ పోర్టుని ప్రారంభించనున్నారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం ఏపీ ప్రభుత్వానికి ప్రధాని మోడీ డేట్ ఫిక్స్ చేస్తూ సమాచారం అందించినట్లుగా చెబుతున్నారు. ఇదిలా ఉంటే జూలై 5న ఈ ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం జరుగుతుందని అంతా అనుకున్నారు. కానీ ఆ డేట్ మారింది. జూలైలో అనేక ఇతర తేదీలను కూడా చెప్పినా ఆఖరికి ఆగస్ట్ 1 అన్నదే ఖరారు అయింది.

**చరిత్రలో నిలిచేలా ప్రారంభోత్సవం**

ఇదిలా ఉంటే భోగాపురం ఎయిర్ పోర్టు ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభం జరుగుతోంది కాబట్టి చరిత్రలో నిలిచేలా ఈ కార్యక్రమం మొత్తం జరగాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం పట్టుదలగా పనిచేస్తోంది. దానిని సంబంధించి ఇపుడు సన్నాహాలు వేగవంతం అయ్యాయి. మరో వైపు చూస్తే భోగాపురం విమానాశ్రయంపై సమీక్షలో చంద్రబాబు మాట్లాడుతూ భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారం అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది ఏపీకి ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్ట్ అని బాబు అన్నారు.

**కొత్త అవకాశాలు తీసుకొస్తుంది**

భోగాపురం ఎయిర్ పోర్టు ఎన్నో కొత్త అవకాశాలు తీసుకుని వస్తుందని చంద్రబాబు చెప్పుకొచ్చారు. పోర్టులు హైవేలు పరిశ్రమలు ఎయిర్ పోర్టు టూరిజం వంటి భారీ ప్రాజెక్టులతో ఉత్తరాంధ్ర ఇక అన్ స్టాపబుల్ అని బాబు వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రా ప్రాంత స్థితిగతులను ఎయిర్ పోర్టు సమూలంగా మార్చేస్తుందని బాబు ధీమా వ్యక్తం చేశారు.

**టీడీపీతోనే మొదలై :** ఇదిలా ఉంటే 2014లో నాటి తెలుగుదేశం ప్రభుత్వంలో మొదలైన భోగాపురం ఎయిర్ పోర్టు పనులను కూటమి ప్రభుత్వం వేగవంతం చేసింది. తిరిగి టీడీపీ హయాంలోనే ఈ ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం చేసుకోవడం విశేషం. కేవలం రెండేళ్ల కాలంలోనే ఈ ఎయిర్ పోర్టు పూర్తి కావడం మరో విశేషం. ఇక సర్వాంగ సుందరంగా తయారైన భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించాలని కనీ వినీ ఎరుగని తీరులో ఈ వేడుక సాగాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

**ఉత్తరాంధ్రాకు గేమ్ చేంజర్ :** ఇక ఉత్తరాంధ్రా ఎకనమిక్ యాక్టివిటీ ఈ ఎయిర్ పోర్టుతో ఉరుకులు పరుగులుపెడుతుందని భావిస్తున్నారు. అలాగే ఆపరేషన్స్ ఆ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మారుతాయని, సామాన్యులు కూడా అనేక రకాలుగా లబ్ది పొందుతారని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఇది కేవలం విమానయాన రవాణా మాత్రమే కాకుండా టూరిజం, పారిశ్రామికపరంగా కూడా ఉత్తరాంధ్రా ప్రాంత అభివృద్ధికి ఈ ఎయిర్ పోర్టు ఉపయోగపడుతుందని అంటున్నారు. ఇదే సమయంలో విశాఖ ఎకనమిక్ రీజియన్‌లో ఈ ఎయిర్ పోర్టు కీలక పాత్ర పోషిస్తుందని చెబుతున్నారు. హైదరాబాద్‌లో వచ్చిన శంషాబాద్ ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్టు ఆ ప్రాంతంలో ఎటువంటి మార్పులు తెచ్చిందో నేడు భోగాపురంతో ఆ ప్రాంతంలోనూ అటువంటి మార్పులే తెస్తుందని నిపుణులు అంటున్నారు. అలాగే ఎకనమిక్ యాక్టివిటీ పెరిగి అన్ని వర్గాలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని సంపద సృష్టికి అవకాశం ఏర్పడుతుందని భావిస్తున్నారు.

### సుజన మైత్రి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# పలు సేవా కార్యక్రమాలు




**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం రూరల్ మండలం తాండవపల్లికి చెందిన విశ్రాంత భారత జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) పరిపాలనాధికారి (ఏఓ), పి-4 మార్గదర్శి కందికట్ల మెషాక్ తన తల్లిదండ్రులు కందికట్ల సుబ్రహ్మణ్యం, జానకమ్మ జ్ఞాపకార్థం స్థాపించిన "సుజన మైత్రి ఛారిటబుల్ ట్రస్ట్" ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇచ్చిన "గ్రామాలకు తిరిగి వెళ్లండి... సమాజానికి తిరిగి సేవ చేయండి" అనే సందేశాన్ని, మదర్ థెరీసా చెప్పిన "ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు గొప్పవి" అనే సూక్తిని ఆదర్శంగా తీసుకుని ట్రస్ట్ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర - పి-4 కార్యక్రమంలో భాగంగా ప్రజలు, ప్రైవేట్ సంస్థల పరస్పర సహకారంతో గ్రామాభివృద్ధికి తోడ్పడాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు చేపడుతోంది. ఇటీవల సాయి విశ్వాస్ ఆసుపత్రి సహకారంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. అలాగే తాండవపల్లి ప్రాథమిక పాఠశాలకు రూ.20 వేల విలువైన బీరువాను పి-4 బృందం, గ్రామ సచివాలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థుల సమక్షంలో ట్రస్ట్ తరఫున అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి కందికట్ల పద్మావతి, మాజీ సర్పంచులు గంగుమళ్ల ఏసుబాబు, పరమట శరత్‌బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మాజీ ఎంపీటీసీ క్రైరం సత్తిబాబు, ఎంపీటీసీ రేవు శ్రీనుబాబు, నంద్యాల దొరబాబు, పరమట శ్రీనివాసరావు, మోసుగంటి మంగ, రంకిరెడ్డి శ్రీను, పోతుమూడి రవికుమార్, కుంచె కొండ తదితరులు పాల్గొన్నారు.

### ఫ్లాష్ బ్యాక్ ముచ్చట

# ముద్రగడకు ఫోన్ చేసి షాక్ ఇచ్చిన నేదురుమల్లి!






ముద్రగడ పద్మనాభం ఇటీవల దివంగతులు అయ్యారు. దాదాపుగా అయిదు దశాబ్దాల పాటు ప్రజా జీవితంలో ఉన్న ఈ దిగ్గజ నాయకుడు అధికారానికి పదవులకు మాత్రం ఎంతో దూరంగానే ఉన్నారు. ఆయన రెండు సార్లు మంత్రి అయ్యారు కానీ ఎక్కువ కాలం పని చేయలేకపోయారు. ఎన్టీఆర్ కేబినెట్ లో ఎక్సైజ్ శాఖను చూసినా తక్కువ కాలమే పనిచేశారు. ఇక 1989లో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో మంత్రి అయినా ఏడాది మాత్రమే ఆ అమాత్య పదవి ఉంది. అయితే ముద్రగడ ఎక్కువ కాలం ఉద్యమ నేతగానే ఉంటూ తన సొంత సామాజిక వర్గం కోసం పాటుపడ్డారు. అదే సమయంలో ఆయన మంత్రి పదవులకు ఇతర పదవులకు ఏనాడు ఎవరినీ అడిగింది లేదని చెబుతారు. ఆయనకి ఇవ్వాలని ఇచ్చిన పదవులే ఆయన అందుకున్నారు.

**పేర్ల కన్ఫ్యూజన్‌తోనే అలా :** ఇదిలా ఉంటే 1989లో అధికారంలోకి వచ్చిన చెన్నారెడ్డి 1990 లో దిగిపోయారు. ఆయన తరువాత నేదురుమల్లి జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన తన మంత్రి వర్గ జాబితా తయారు చేస్తూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి కాంగ్రెస్ సీనియర్ నేత పంతం పద్మనాభాన్ని మంత్రి గా తీసుకోవాలని అనుకున్నారు. ఇక 1989లో పంతం పద్మనాభం పెద్దాపురం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ముద్రగడ పద్మనాభం ప్రతిపాడు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇద్దరూ ఒకే జిల్లా ఒకే ప్రాంతం వారు పక్క పక్క ఊళ్ళే కావడం విశేషం. అయితే ఇదే పద్మనాభం పేరు అయితే ఆనాటి ప్రభుత్వ పెద్దలకు కూడా కన్ఫ్యూజన్ ఏర్పడింది. ఆ రోజులలో సెల్ ఫోన్లు లేనందువల్ల పంతం పద్మనాభానికి ట్రంకాల్ బుక్ చేయమని నేదురుమల్లి అధికారులను కోరారు. వారు పంతం పద్మనాభం అనుకుని ముద్రగడకు ట్రంకాల్ కలిపారు.

**మంత్రిగా తీసుకుంటున్నాను అంటూ :** ఇక ఫోన్లో నేదురుమల్లి అవతల ఉండడంతో ముద్రగడ ఎత్తుకున్నారు. మీకు మంత్రి పదవి ఇస్తున్నాను, ఈ విషయం ఎవరికీ చెప్పవద్దు అని చెప్పి నేదురుమల్లి ఫోన్ పెట్టేశారుట. దాంతో ఈ ఫోన్ కాల్ ని స్వయాన తానే విన్నది ముద్రగడ అన్నది తరువాత కానీ ఆనాటి ప్రభుత్వ అధికారులకు తెలియదు. అయితే పంతానికి మంత్రి పదవి అన్నది ముద్రగడకు కూడా తరువాత తెలిసింది అంటారు. ఇక అప్పటికే మంత్రిగా చేసిన ముద్రగడను కాదని పంతం పద్మనాభానికి చాన్స్ ఇచ్చిన నేదురుమల్లి అదే విషయం ముద్రగడకే పొరపాటున చెప్పేశారు అని ఫ్లాష్ బ్యాక్ ముచ్చట్లను గురించి తాజాగా చర్చిస్తూ చెప్పుకుంటున్నారు. ఆ తరువాత నేదురుమల్లి జనార్ధనరెడ్డి ప్రభుత్వంలో దేవాదాయ శాఖ మంత్రిగా పంతం పద్మనాభం పనిచేశారు. అంతే కాదు 1991లో పంతం పద్మనాభం ఆధ్వర్యంలో గోదావరి పుష్కరాలు జరిగాయి కూడా.

### నల్లమిల్లికి డబుల్ ధమాకా..

# బీజేపీ ఎమ్మెల్యేకి టీడీపీ బంపర్ ఆఫర్



అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జుల నియామకంలో టీడీపీ తీసుకున్న ఓ నిర్ణయం హాట్ టాపిక్ అవుతోంది. తమ పార్టీ ఎమ్మెల్యేలు లేని చోట కేడర్ కు దిశానిర్దేశం చేసేందుకు టీడీపీ అధిష్టానం ఇటీవల ఇంచార్జులను నియమించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు ఇచ్చిన సీట్లతోపాటు ప్రతిపక్షం గెలిచిన 11 చోట్ల ఇంచార్జులకు బాధ్యతలు అప్పగించిన టీడీపీ తూర్పుగోదావరి జిల్లాలో బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న అనపర్తి నియోజకవర్గానికి ఆయన కుమారుడికే బాధ్యతలు అప్పగించింది. పార్టీలో ఒకరిద్దరు నాయకులు ఇంచార్జి పదవులను ఆశించినప్పటికీ టీడీపీ హైకమాండ్ మాత్రం బీజేపీ ఎమ్మెల్యే కుటుంబానికి పదవి అప్పగించడంపై విస్తృత చర్చ జరుగుతోంది. బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుమారుడు మనోజ్ కుమార్ రెడ్డికి అనపర్తి బాధ్యతలు అప్పగించిన టీడీపీ వ్యూహాత్మకంగా అడుగులు వేసిందని అంటున్నారు. ఈ నియామకం ద్వారా కూటమిలో తలనొప్పులు లేకుండా చూసుకోవడమే కాకుండా, భవిష్యత్తులో నల్లమిల్లి కుటుంబం చేయి దాటిపోకుండా జాగ్రత్త పడిందని అంటున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే నల్లమిల్లికి గట్టి పట్టువుండగా, ఆయన తొలి నుంచి టీడీపీలో ఉండటం, గత ఎన్నికల్లో హైకమాండ్ సూచనల మేరకు బీజేపీలో చేరినట్లు చెబుతున్నారు. ఇప్పుడు అక్కడ నల్లమిల్లి స్థానంలో వేరొకరికి బాధ్యతలు అప్పగిస్తే లేనిపోని వివాదాలకు అవకాశం ఇచ్చినట్లు అవుతుందనే ఆలోచనతో ఎమ్మెల్యే కుమారుడికే ఇంచార్జి బాధ్యతలు అప్పగించారని అంటున్నారు. ఎమ్మెల్యే కుమారుడికి ఇంచార్జి పదవి ఇవ్వడంపై పార్టీలో విస్తృత చర్చ జరుగుతోంది. ఈ నియామకం వల్ల నల్లమిల్లి వారసుడికి లైన్ క్లియర్ అయినట్లే అంటున్నారు. నిజానికి కూటమిలో పలుచోట్ల టీడీపీ మిత్రపక్షాలకు ఇంచార్జుల మూలంగా తలనొప్పులు వస్తున్నాయని అంటున్నారు. జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న చోటు టీడీపీ ఇంచార్జులు ఓవర్ టేక్ చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. దీనివల్ల మిత్ర బేధాలు తలెత్తుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. మిత్రపక్షాల ఎమ్మెల్యేలు, పార్టీ ఇంచార్జుల మధ్య సమన్వయం సాధించడం కూడా తలకు మించిన భారం అవుతోందని అంటున్నారు. ఈ పరిస్థితులను గమనించే టీడీపీ అధిష్టానం వ్యూహాత్మకంగా బీజేపీ ఎమ్మెల్యే కుమారుడికే ఇంచార్జి బాధ్యతలు అప్పగించడం ద్వారా ఎటువంటి వివాదాలకు తావివ్వకూడదనే గట్టి నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. దీనిద్వారా ఎమ్మెల్యే నల్లమిల్లికి డబుల్ ధమాకా లభించిందని అంటున్నారు. గత ఎన్నికల సమయంలో పట్టుబట్టి ఎమ్మెల్యే టికెట్ సాధించుకున్న రామకృష్ణారెడ్డి నియోజకవర్గంలో రెండు పార్టీలను చేతిలో పెట్టుకోవడం కూడా రాజకీయంగా పట్టు పెంచుకున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. సాంకేతికంగా బీజేపీలోకి వెళ్లి ఆ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఆయన మనసు అంతా టీడీపీతోనే ఉండటం వల్ల ఆ పార్టీ కూడా ఈ విషయంలో ప్రత్యామ్నాయ ఆలోచన చేయకుండా నల్లమిల్లి కుటుంబానికి ప్రాధాన్యం ఇచ్చిందని చెబుతున్నారు.





# పవనే గేమ్ చేంజర్... 2029 సంగతేంటి?



ఉమ్మడి ఏపీ రెండుగా విడిపోయాక విభజన ఏపీలో కొత్త రాజకీయం మొదలైంది. అంతే కాదు సామాజిక సమీకరణలు మరింత ముఖ్య పాత్ర పోషించడం కూడా ప్రారంభం అయింది. ఇక ఒక్కసారి చూసుకుంటే రెండు పార్టీల వ్యవస్థ ఏపీలో ఇంకా కొనసాగుతున్నా మూడవ పార్టీగా ముందుకు వచ్చిన జనసేన దాని అధినేత పవన్ కళ్యాణ్ మాత్రమే ఏపీ రాజకీయాల రాతను మారుస్తున్నారు. ఆయన చేతిలోనే ఏపీ రాజకీయం మొత్తం సాగుతోంది. పవన్ కళ్యాణ్ సినీ నటుడుగా పవర్ స్టార్ గా రీల్ లైఫ్ లో ఉంటూ రియల్ లైఫ్ లో పొలిటీషియన్ గా తన పవర్ ఏంటో గడచిన 12 ఏళ్ళుగా ఏపీ రాజకీయాల్లో అధికంగా చూపిస్తున్నారు.

**ప్రభుత్వాల ఏర్పాటు వెనక :** ఇక ఒక్కసారి 2014 దాకా వెళ్తే ఆనాడు పవన్ కళ్యాణ్ జనసేన స్థాపించి టీడీపీకి బీజేపీకి గట్టి మద్దతు ప్రకటించారు. ఆ తరువాతనే ఏపీలో మొత్తం రాజకీయం మారిపోయింది అని గుర్తు చేస్తున్నారు. ఎన్నికలకు నెల రోజులు ముందు దాకా వైసీపీకి ఎడ్జ్ ఉందని సర్వేలు అనేకం వచ్చాయి. ఒక విధంగా వైసీపీకి మంచి హైప్ ఉన్న వేళ పవన్ ఇచ్చిన మద్దతు టీడీపీ ఇక్కడ గెలవడానికి బీజేపీ కూడా ఎంపీ సీట్లు గెలుచుకోవడానికి ఎంతగానో దోహదపడింది అన్న విశ్లేషణలు ఉన్నాయి. ఇక 2019 ఎన్నికలను తీసుకుంటే అదే పవన్ జనసేన ఒంటరిగా బరిలోకి దిగింది. దాంతో ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం గద్దె దిగాల్సి వచ్చింది. బీజేపీకి డిపాజిట్లు గల్లంతు కావడమే కాదు ఒక్క శాతం కంటే తక్కువ ఓట్లు వచ్చాయని గుర్తు చేస్తున్నారు.

**పవన్ కాదు సునామీ :** ఈ మాటలు ఎన్డీయే పక్ష సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా జనసేనానిని ఉద్దేశించి అన్నవి. పవన్ గురించి చెబుతూ ఆయన దేశం మొత్తంలో ఉన్న ఎన్డీయే మిత్ర పక్షాలకు ఆయన్ని అలా పరిచయం చేశారు. ఒక విధంగా 2024 ఎన్నికలలో కేంద్రంలో బీజేపీ మూడవసారి అధికారంలోకి వచ్చిందంటే దానికి ఏపీలో టీడీపీ జనసేన ఎంపీల బలమే కారణం. మరి ఈ బలం ఎలా వచ్చింది అంటే పవన్ తాను ఎంతగానో తగ్గి మరీ సీట్లను త్యాగం చేసి కుదిర్చి పెట్టిన కూటమి ఒప్పందం అని కూడా గుర్తు చేసుకోవాల్సి ఉంది అంటున్నారు. ఇక కూటమి ఎప్పుడైతే స్ట్రాంగ్ గా ముందుకు వచ్చిందో ఆనాడే వైసీపీ ఓడిపోతుందని అందరికీ అర్థం అయిపోయింది. అయితే తేడా అల్లా వైసీపీ మరీ ఇంత దారుణంగా ఓటమి పాలు అవుతుందని ఎవరూ అనుకోలేదు.

**2029లో సైతం :** ఇదే వరసలో చూస్తే 2029 ఎన్నికల్లో సైతం పవన్ ప్రభావం కచ్చితంగా ఉంటుందని విశ్లేషణలు ఉన్నాయి. పవన్ కూటమితో కలసి ఉంటే లెక్క వేరుగా ఉంటుంది ఆయన విడిగా పోటీ చేస్తే లెక్క మరోలా ఉంటుందని విశ్లేషణలు ఉన్నాయి. ఇక మాజీ ఎంపీ మాజీ వైసీపీ నేత విజయ్ సాయి రెడ్డి అయితే తన మాజీ పార్టీ వైసీపీ గెలుపు అవకాశాల గురించి ఆ మధ్య మాట్లాడుతూ కూటమిగా ఉన్నంత కాలం వైసీపీకి విజయావకాశాలు కష్టమే అని పేర్కొన్నారు. కూటమి కనుక విచ్ఛిన్నం అయితే కచ్చితంగా వైసీపీ గెలుపు సాధిస్తుంది అని కూడా ఆయన చెప్పారు. దీనిని బట్టి ఏపీలో ఏ పార్టీ అధికారలోకి రావాలన్నా ఎవరూ ప్రతిపక్షంలో ఉండాలన్నా కూడా డిసైడ్ చేస్తే మెయిన్ ఫ్యాక్టర్ జనసేన దాని అధినేత పవన్ అని స్పష్టంగా అర్థం అవుతోంది.

**జనసేన ఆలోచనలు :** అయితే జనసేన మరి కొద్ది నెలలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లలో పోటీ చేయాలని చూస్తోంది. అంతే కాదు 2029 ఎన్నికల నాటికి సంస్థాగతంగా తన పార్టీని విస్తరించాలని చూస్తోంది. అంటే 2029 ఎన్నికల్లో జనసేన కేవలం ఎవరు అధికారంలో ఉండాలో ఎవరి ప్రతిపక్షంలో ఉండాలో డిసైడ్ చేయడం మాత్రమే కాదు తాను రాజ్యాధికారం చేపట్టేందుకు మార్గాలని కూడా అన్వేషిస్తోంది అని అంటున్నారు. ఈ ప్రక్రియలోనే కూటమిలో సర్దుబాట్లు అన్నవి సాఫీగా సాగితే మాత్రం ఏ ఇబ్బంది ఉండదు, లేకపోతే 2029 ఎన్నికల్లో ఏపీ రాజకీయాల్లో పెను మార్పులు వస్తాయని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# అన్నా.. దయచేసి విశ్రాంతి తీసుకో..!

## పవన్ ఆరోగ్యంపై అభిమానుల ఆవేదన



ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నివాసం అభిమానుల తాకిడితో కిటకిటలాడుతోంది. ఇటీవల ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో పవన్ కుడి భుజానికి శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిందే. శస్త్రచికిత్స అనంతరం కోలుకునేందుకు పవన్ కనీసం నాలుగు రోజుల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని సూచించారు. సీఎం చంద్రబాబు సైతం పవన్ ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యల నుంచి కోలుకున్న తర్వాతే పాలన విధుల్లో చేరాలని కోరారు. కానీ, పవన్ ఇంటి వద్ద పరిస్థితి చూస్తే ఇందుకు పూర్తి భిన్నంగా కనిపిస్తోంది. ఆసుపత్రి నుంచి ఇంటికి తిరిగి వచ్చినప్పటి నుండి ఆయనను కలిసేందుకు వస్తున్న నేతల తాకిడితో పవన్ మరింత అలసటకు గురి అవుతున్నారనే ఆవేదన వ్యక్తం అవుతోంది. పవన్ కళ్యాణ్‌ను పరామర్శించడానికి వస్తున్న నేతల క్యూ చూస్తుంటే, ఇది కేవలం మర్యాదపూర్వకమైన పరామర్శలా లేదని వ్యాఖ్యానిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి దృష్టిలో పడేందుకు నేతలు ఒకరికొకరు పోటీ పడుతున్నట్లు కనిపిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీకి చెందిన ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జ్‌లతోపాటు ఇతర రాజకీయ పక్షాలకు చెందిన కీలక నేతలు కూడా ఆయనను కలిసేందుకు ఆసక్తి చూపుతున్నారు. శుక్రవారం ఒక్కరోజే పవన్ సుమారు ఆరు గంటల పాటు నేతలతో సమావేశమై, వారితో మాట్లాడటంలోనే సమయాన్ని గడపాల్సి వచ్చిందని చెబుతున్నారు. అతి మర్యాదస్తుడైన పవన్, వచ్చే వారిని కాదనలేక ఇబ్బందులు పడుతున్నారని పార్టీ వర్గాలే అంగీకరిస్తున్నాయి.

### వైద్యుల సూచనకు విరుద్ధం

భుజం సర్జరీ అయిన తర్వాత కుడి చేతికి పూర్తి విశ్రాంతి అవసరం. అయితే, పరామర్శకు వచ్చే వారికి స్వాగతం పలకడం, షేక్ హ్యాండ్లు ఇవ్వడం, బొకేలు అందుకోవడం వంటి పనులతో ఆయన కుడి భుజంపై తీవ్రమైన ఒత్తిడి పడుతోందని అంటున్నారు. ఇలాగే కొనసాగితే గాయం మానడానికి ఆలస్యమవడమే కాకుండా, భవిష్యత్తులో ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితిపై సోషల్ మీడియాలో జనసేన కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "పవన్‌కు రాజకీయ సమావేశాలు, పరామర్శల కంటే ఆరోగ్యం ముఖ్యం" అంటూ సూచిస్తున్నారు. అంతేకాకుండా పవన్ కు విశ్రాంతి ఇవ్వండి అని కోరుతూ పోస్టులు చేస్తున్నారు.

# రామ్మోహన్ నాయుడు చరితార్థుడు!



కింజరాపు రామ్మోహన్ నాయుడు చరితార్ధుడు కాబోతున్నారు. ఉత్తరాంధ్రా రాజకీయ చరిత్రలో ఆయన పేరు సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుంది అని అంటున్నారు. ఎందుకంటే ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉండగా ఆయన ఉత్తరాంధ్రా రీజియన్ లో భోగాపురంలో అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు కావడం అన్నది బిగ్ అచీవ్ మెంట్ అని అంటున్నారు. దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నా ఎంతో మందికి ఈ తరహా బంగారు అవకాశాలు అయితే రావు అనే అంటున్నారు. తమ జీవిత పర్యంతం ప్రజా సమస్యల మీద పోరాడినా కూడా తమ ప్రాంతానికి మేలు చేసే విషయంలో ఎంతో పట్టుదలగా ప్రయత్నాలు చేసినా తాము అధికారంలో ఉండగా వాటి ఫలితాలను జనాలకు అందించి ఆ వేదిక మీద తాము నిలిచి ఉండడం అంటే రేఫ్ ఫీట్ అనే చెప్పాలి. ఇపుడు దానిని రామ్మోహన్ నాయుడు సాధించారు.

**శిలాఫలకం మీద ఘనంగా :** ఇక భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు ప్రారంభానికి ముహూర్తం ఫిక్స్ అయిపోయింది ఆగస్టు 1వ తేదీన మోడీ చేతుల మీదుగా ఈ ఎయిర్ పోర్టు శ్రీకారం చుట్టుకోబోతోంది. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు సంబంధిత శాఖ మంత్రిగా వేదిక మీద నిలిచి ఉంటారు. ఆయన పేరు శిలా ఫలకం మీద ఘనంగా లిఖించబడుతోంది. దాంతో ఆయన ఇక మీదట ఏమి చేసినా మరింతగా సాధించినా కూడా తన జీవిత కాలానికి ఆ మాటకు చెప్పాల్సి వస్తే కింజరాపు కుటుంబానికే తరగని కీర్తిగా భోగాపురం ఎయిర్ పోర్టుని చూపించుకోవచ్చు అని అంటున్నారు.

**విస్తరణ ఊహాగానాల మధ్య :** ఇదిలా ఉంటే కేంద్ర మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని గత రెండు నెలలుగా ఊహాగానాలు వచ్చాయి. అదే కనుక జరిగి ఉంటే కనుక ఈపాటికి రామ్మోహన్ శాఖ వేరేదిగా ఉండేదని అంటున్నారు. ఆయనకు విస్తరణలో గ్రామీణాభివృద్ధి శాఖ ఇస్తారని కూడా ప్రచారం సాగింది. అయితే జాతీయ స్థాయిలో అనేక సమీకరణలు వ్యూహాల మధ్య కేంద్ర మంత్రి వర్గ విస్తరణ ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు కూడా స్టార్ట్ అయ్యాయి. అవి ఆగస్టు 13 దాకా జరుగుతాయి. ఈ సమావేశాలు పూర్తి అయ్యేంతవరకూ విస్తరణ అన్నది ఉండదని చెబుతున్నారు. ఈలోగానే భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభం కావడంతో రామ్మోహన్ కి ఇది అరుదైన గౌరవంగా చెబుతున్నారు.

**ఉత్తరాంధ్రా నుంచి :** ఈ మధ్యనే ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన రామ్మోహన్ తాను భోగాపురం ఎయిర్ పోర్టు ఓపెనింగ్ కోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నట్లుగా చెప్పారు. సంబంధిత శాఖా మంత్రిగానే కాకుండా ఉత్తరాంధ్రా నుంచి ప్రతినిధిగా కూడా ఉత్సాహంగా ఉన్నాను అని చెప్పారు. ఇపుడు ఆయన కోరిక తీరబోతోంది అని అంటున్నారు. ఇదిలా ఉంటే గతంలో అంటే 2014లో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వంలో పౌర విమాన యాన శాఖ మంత్రిగా ఉత్తరాంధ్ర కు చెందిన ఎంపీ విజయనగరం పూసపాటి సంస్థానాధీశుడు అశోక్ గజపతిరాజు ఈ బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో పునాది రాయి పడితే మళ్ళీ అదే ఉత్తరాంధ్ర కు చెందిన శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా ఈ ఎయిర్ పోర్టు ఓపెన్ కావడం ఈ ప్రాంతానికే గర్వకారణం అని అంటున్నారు.

### సీదిరి అప్పలరాజు కొడుకు కేసులో

# ఇద్దరు పోలీసు అధికారులపై వేటు

**సీదిరి కొడుకుపై హిట్ అండ్ రన్ కేసు**

**నిందితులను రక్షించేందుకు కాశీబుగ్గ పోలీసులు యత్నించారని ఆరోపణలు**

**సాక్ష్యాలు తారుమారు చేసేందుకు యత్నించారంటూ సీఐ, ఎస్సైపై వేటు**



వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు చిక్కుకున్న 'హిట్ అండ్ రన్' కేసులో పోలీసుల తీరుపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ కేసు విచారణలో మొదటి నుంచి అలసత్వం వహించడంతో పాటు, నిందితులకు కొమ్ముకాస్తూ సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారన్న తీవ్ర ఆరోపణల నేపథ్యంలో ఇద్దరు అధికారులపై వేటు పడింది. ఈ కేసుకు సంబంధించి కాశీబుగ్గ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణను ఉన్నతాధికారులు తక్షణమే వేకెన్సీ రిజర్వ్ (వీఆర్)కు పంపుతూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే కేసులో విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు గానూ ఎస్సై సునీల్‌ను ఇప్పటికే వీఆర్‌కు పంపించిన సంగతి తెలిసిందే. శ్రీకాకుళం జిల్లాలో సంచలనం సృష్టించిన ఈ రోడ్డు ప్రమాద ఘటనలో... బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి నిందితులను రక్షించేందుకు కాశీబుగ్గ పోలీసులు తెరవెనుక చక్రం తిప్పారనే విమర్శలు వెల్లువెత్తాయి. కేసును పక్కదారి పట్టించేందుకు వారు వ్యవహరించిన తీరుపై విచారణ జరిపిన ఉన్నతాధికారులు, ప్రాథమిక ఆధారాల ప్రాతిపదికన సీఐ, ఎస్ఐ ఇద్దరినీ వీఆర్ కు పంపించడం పోలీస్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# పంచదార్ల కొండను మింగేస్తున్నారు.. పవన్ కల్యాణ్ ఏం ప్రాయశ్చిత్తం చేస్తారు?

**కూటమి నేతలపై వైసీపీ మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్ ధ్వజం - వందల లారీల గ్రావెల్ తరలిస్తూ కొండను పిండి చేస్తున్నారని మండిపాటు**

**సొంత కంపెనీల పేరుతో పర్మిట్లు తెచ్చుకుని కొండలను మాయం చేస్తున్నారన్న కన్నబాబు**

అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గ పరిధిలోని చారిత్రాత్మక పంచదార్ల కొండపై జరుగుతున్న అక్రమ మైనింగ్‌కు వ్యతిరేకంగా స్థానిక గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని వైసీపీ మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, కురసాల కన్నబాబు, దాడిశెట్టి రాజా, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, బొడ్డేడ ప్రసాద్ తదితరులు సందర్శించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కూటమి నేతల తీరుపై వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వ హయాంలో దోపిడీకి హద్దు అదుపు లేకుండా పోతోందని గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. స్థానిక ఎంపీ సీఎం రమేశ్ అనకాపల్లి జిల్లాలో పంచభూతాలను దోచేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. వందల లారీల గ్రావెల్ తరలిస్తూ కొండలను పిండి చేస్తున్నారని, 1200 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన పవిత్రమైన పంచదార్ల కొండను సైతం మింగేస్తూ మహా పాపానికి ఒడిగడుతున్నారని ధ్వజమెత్తారు. నిత్యం సనాతన ధర్మం గురించి మాట్లాడే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇక్కడ జరుగుతున్న విధ్వంసంపై ఎందుకు నోరు విప్పడం లేదని, ఈ పాపానికి ఆయన ఏం ప్రాయశ్చిత్తం చేసుకుంటారని నిలదీశారు.



'దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు' కూటమి నేతలు దోపిడీకి పాల్పడుతున్నారని మాజీ మంత్రి కన్నబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప నుంచి వచ్చిన సీఎం రమేశ్ ఇక్కడ ప్రజాసేవ చేస్తారనుకుంటే... తన సొంత కంపెనీల పేరుతో పర్మిట్లు తెచ్చుకుని కొండలను మాయం చేస్తూ పర్యావరణాన్ని దారుణంగా దెబ్బతీస్తున్నారని విమర్శించారు. తెల్లవారితే సనాతన ధర్మం అనే వాళ్లు ఉమా ధర్మలింగేశ్వర స్వామి ఆలయానికే గుండు కొడుతున్నారని ఆరోపించారు. ఇక్కడ జరుగుతున్న అన్యాయాన్ని తమ అధినేత జగన్ దృష్టికి తీసుకెళ్తామని, ఈ నెల 21న 'చలో పంచదార్ల' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రకటించారు. రాబోయే సోమవారంలోపు మైనింగ్ లీజులను రద్దు చేసి, 30 కిలోమీటర్ల పరిధిలోని ఈ కొండలను 'నో మైనింగ్ జోన్'గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మహాభారతంలో ప్రస్తావన ఉన్న, చోళుల కాలం నాటి ఉమా ధర్మలింగేశ్వర స్వామి ఆలయం వెలసిన ఈ పంచదార్ల కొండలు అత్యంత పవిత్రమైనవని దాడిశెట్టి రాజా గుర్తుచేశారు. సంపద సృష్టి అనే సాకుతో ఎక్కడి నుంచో వచ్చి ఉత్తరాంధ్ర వారసత్వ సంపదను దోచుకుంటుంటే ఇక్కడి సనాతనవాదులకు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ... పంచదార్ల కొండలపై కూటమి అనే అనకొండలు పడ్డాయని ఎద్దేవా చేశారు. ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే సుందరపు కుమార్ ఇద్దరూ గద్దల్లా కొండలను దోచుకుంటున్నారని, ప్రజలకు జీవనాధారమైన ఈ కొండల అక్రమ మైనింగ్‌పై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఏపీలో స్వాతంత్ర్య వేడుకలపై

# సీఎస్ ఉన్నతస్థాయి సమీక్ష

**రాష్ట్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భారీ ఏర్పాట్లు**

**'స్వర్ణాంధ్ర 2047' ఇతివృత్తంతో ఈసారి వేడుకల నిర్వహణ**

**అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో జరగనున్న ప్రధాన కార్యక్రమం**

**ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ శకటాల ప్రదర్శన**

**ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**



ఆంధ్రప్రదేశ్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గతంలో ఎన్నడూ లేని రీతిలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత సన్నాహాలు చేస్తోంది. 'స్వర్ణాంధ్ర 2047' ఇతివృత్తంతో రాజధాని అమరావతి వేదికగా ఈ వేడుకలను నిర్వహించనున్నారు. కార్యక్రమ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జె. సాయి ప్రసాద్ శుక్రవారం సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధాన వేడుకలను అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేలా, వారిలో అవగాహన పెంపొందించేలా ఆయా శాఖలు ప్రత్యేక శకటాలను (ట్యాబ్లోలు) ప్రదర్శించాలని సీఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో జీఏడీ ముఖ్య కార్యదర్శి శ్యామలరావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వేడుకల నిర్వహణ ప్రణాళికను వివరించారు. ఈ జాతీయ పండుగ నిర్వహణలో ఎటువంటి లోపాలకు తావులేకుండా పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎస్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
సోమవారం, 20 జూలై 2026
www.viswamvoice.com



# ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించిన బత్తుల

## విద్యార్థినులతో మాట మంతి




**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ ఎస్సీ బాలికలు వసతి గృహాన్ని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆకస్మిక సందర్శించి మౌలిక వసతుల కల్పనపై విద్యార్థినులతో ముచ్చటించారు.ఆదివారం కోరుకొండ ఎస్సీ బాలికలు వసతి గృహంలో విద్యార్థులకు మౌలిక వసతులు, నిర్వహణ, పౌష్టికాహారం,ఆహార నాణ్యత, నేర్పుతున్న చదువులు, అందుతున్న బట్టలు, హాస్టల్లో శుభ్రత, బాలికల ఆరోగ్యం, క్రమశిక్షణ వంటి అంశాలపై నేరుగా బాలికలను అడిగి తెలుసు కున్నారు.హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ఏవైనా తప్పులుంటే వెంటనే సరి చేసుకోవాలని లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దూర ప్రాంతాల నుంచి చదువు కోసం వచ్చిన బాలికలకు సౌకర్యాలు కల్పించడమే మన ప్రధాన బాధ్యత అన్నారు. వసతి గృహం అవసరాలను ఎప్పటికప్పుడు సమీక్షించి, వాటిని పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అడ్డాల శ్రీను, అడపా శ్రీనివాస్, యర్రంశెట్టి పోలారావు, దేవన దుర్గాప్రసాద్, తెలగంశెట్టి శివ, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# పెదపాటి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

## కీళ్ల నొప్పులు ఆదిలోనే గుర్తిస్తే నివారణ సులభతరం : డాక్టర్ సంజీవరావు
## నేటి రోజుల్లో ఆరోగ్యమే మహాభాగ్యం : భీమరాజు




**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** నేటి రోజుల్లో ఆరోగ్యానికి మించిన మహాభాగ్యం మరొకటి లేదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెదపాటి భీమరాజు అన్నారు. ఆదివారం నరసాపురంలోని తన స్వగృహం వద్ద "చిరంజీవి హాస్పిటల్" వారి సౌజన్యంతో భీమరాజు ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, పెద్ద సంఖ్యలో గ్రామస్తులకు ఉచితంగా బిపి, షుగర్, కీళ్లు, గుండె సంబంధిత వ్యాధులతో పాటు చర్మ సమస్యల పైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా భీమరాజు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని మించిన మహాభాగ్యం లేదని, గ్రామస్తులకు మంచి ఆరోగ్యాన్ని అందించాలన్న లక్ష్యంతో తాను మొదటగా ఉచితం వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నానన్నారు. ప్రాధాన్యత క్రమంలో గ్రామ సమస్యలపై దృష్టి సారించి, అందరితో కలిసి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డాక్టర్ సంజీవరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కువగా కీళ్ల నొప్పుల సమస్యలు తన దృష్టికి వస్తున్నాయని, వాటి నివారణకు ఏమో మందులు వాడి సమస్య పెద్దచేసుకునే కంటే ఆదిలోనే నిపుణులైన వైద్యులను సంప్రదిస్తే కీళ్ల నొప్పులు పూర్తిగా నివారించవచ్చు అన్నారు. పెద్దపాటి ఆధ్వర్యంలో డాక్టర్ సంజీవరావు, డాక్టర్ శిల్పాలకు పూలమాలవేసి, సాల్వతో ఘనంగా సత్కరిస్తూ కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు పీతా శ్రీనుబాబు, కాళ్ళ ఏసుబాబు, దొంగల సూర్యచంద్రం, గుర్రం శ్రీను, ఇసుకపల్లి వెంకట రామయ్య, ఇంటి వెంకటేశ్వర్లు, అంచరి గణేష్, గుర్రం ఈశ్వరరావు, పలువురు ఎన్డీఏ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రత్యేక లోక్ అదాలత్

## 26 బెంచ్‌లు ఏర్పాటు - 1,881 ఎన్.ఐ. యాక్ట్ చెక్ బౌన్స్ కేసులు రాజీమార్గంలో పరిష్కారం - ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎల్.వెంకటేశ్వరరావు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లాలోని వివిధ న్యాయస్థానాల పరిధిలో అపరిష్కృతంగా ఉన్న నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్-1881 (ఎన్.ఐ. యాక్ట్)కు సంబంధించిన కేసుల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా 26 ప్రత్యేక లోక్ అదాలత్ బెంచ్‌లను ఏర్పాటు చేసినట్లు ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) ఛైర్మన్ ఎల్. వెంకటేశ్వరరావు తెలిపారు.ఈ ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా శనివారం 9వ అదనపు జిల్లా జడ్జి జి. షణ్ముఖరావు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం జిల్లా కోర్టులు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల పరిధిలోని ఎన్.ఐ. యాక్ట్ కేసులను పరిశీలించి పరిష్కరించారు.అలాగే రెండవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.వి. నాగ రంజీత్ కుమార్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), మెజిస్ట్రేట్ కోర్టుల పరిధిలోని ఎన్.ఐ. యాక్ట్ కేసులను పరిశీలించి పరిష్కరించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎల్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, మిగిలిన 24 ప్రత్యేక లోక్ అదాలత్ బెంచ్‌లలో కూడా ఆయా కోర్టుల పరిధిలోని నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ చెక్ బౌన్స్ కేసులను పరిశీలించి పరిష్కరించినట్లు తెలిపారు.ప్రత్యేక లోక్ అదాలత్‌లో చెక్ బౌన్స్ కేసులతో పాటు ఎన్.ఐ. యాక్ట్ పరిధిలోని మొత్తం 1,881 కేసులను ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో రాజీమార్గంలో పరిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల సమయం, ధనం ఆదా కావడంతో పాటు, ఇరుపక్షాల మధ్య సఖ్యత నెలకొని పరస్పర అంగీకారంతో వివాదాలకు ముగింపు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# అనకాపల్లి నుంచి కాశీ, అయోధ్యకు ప్రత్యేక రైలు ప్రారంభం

**అనకాపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** అనకాపల్లి నుంచి కాశీ, అయోధ్యకు వెళ్లే ప్రత్యేక రైలును ఆదివారం ఉదయం రైల్వే స్టాండింగ్ కమిటీ ఛైర్మన్, ఎంపీ సీఎం రమేష్ అనకాపల్లి రైల్వే స్టేషన్లో .. ఎమ్మెల్యేలతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పార్లమెంట్ పరిధిలోని ప్రజలను అయోధ్యకు తీసుకెళు_తున్నామన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచన మేరకు అయోధ్యతోపాటు కాశీ దర్శనం కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. 20 బోగీల్లో 1500 మందితో రైలు అనకాపల్లి నుంచి అయోధ్యకు వెళ్తోందన్నారు. ఐదు రోజులపాటు ఈ ప్రయాణం కొనసాగుతుందని తెలిపారు. త్వరలో మరో రైలును అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించామన్నారు. అనకాపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేష్ బాబు, కేఎస్ఎన్ రాజు, కార్పొరేషన్ ఛైర్మన్లు, కూటమి నాయకులు, రైల్వే అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### కాటవరం శ్రీ మహతి ఇంగ్లీష్ మీడియం స్కూలుకు

# ఐదు ప్రతిభ అవార్డులు




**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నియోజకవర్గంలో ప్రైవేటు పాఠశాలలు ఉన్నప్పటికీ కాటవరంలో ఉన్న శ్రీ మహతి ప్రైవేట్ స్కూలు ఐదు ప్రతిభ అవార్డులు కైవసం చేసుకోగలిగింది. పట్టుదల ఉంటే విద్యార్థులు ఏదైనా సాధిం చగలరని కరస్పాండెంట్ ఏ శ్రీనివాస్ నిరూపించారు. విద్యార్థులు తల్లిదం డ్రులు సగర్వంగా తెలియజేస్తున్నారు. క్రమశిక్షణతో పాటు మంచి వి ద్యాబోధన అందించడమే ఇందుకు కారణమని తల్లిదండ్రులు అంటున్నారు. ఈ ఇంగ్లీష్ మీడియం స్కూ లు నుండి పదవ తరగతిలో 600 మార్కులకు గాను నిహాంత్ 596,కే దివ్యశ్రీ 595,పి.అనూష 594,పి. శ్రీనివాస్ 593, జి .ప్రియ 591, అత్యధిక మార్కులను సాధించడంలో ఐదు ప్రతిభ అవార్డులను ఈ ప్రైవేటు స్కూలు కైవసం చేసుకుం దని కరస్పాండెంట్ ఏ. శ్రీనివాస్ విలేకరులకు తెలియజేశారు. విద్యార్థుల భద్రత మరియు విద్యాబోధనలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ప్రమాణాలతో కూడిన విద్యను బోధించడం వల్లనే ర్యాంకులు సా ధించగలుగుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. ఈ విద్యా సంస్థ ప్రతి సంవత్సరం ప్రతి భను కనబరచడంతో అధికారులు, నాయకులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమహతి విద్యా సంస్థ ఉపాధ్యా యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

### అత్యవసర ప్రాణరక్షణలో

# అరుదైన ఘనత

- యశోద హాస్పిటల్స్‌కు అంతర్జాతీయ ప్లాటినం గుర్తింపు
- ఎక్మో సేవలలో దేశంలోనే ఏకైక ప్లాటినం సర్టిఫైడ్ కేంద్రంగా హైటెక్ సిటీ బ్రాంచ్
- 'ఎల్సా' సంస్థ నుంచి లైఫ్ సపోర్ట్ విభాగంలో అత్యున్నత అవార్డు కైవసం
- అత్యంత సంక్లిష్టమైన అవయవ మార్పిడి, ఎయిర్ అంబులెన్స్ సేవలలో ప్రపంచ స్థాయి ప్రమాణాలు
- రోగుల భద్రత, అత్యుత్తమ వైద్యానికే ఎప్పుడూ పెద్దపీట
- రాజమహేంద్రవరంలో మీడియా సమావేశం ద్వారా డాక్టర్ వి.రవిశంకర్ వెల్లడి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ) అత్యవసర వైద్య సేవల్లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ప్రపంచ స్థాయి అవయవ మార్పిడి, అధునాతన ఎయిర్ అంబులెన్స్ సేవలతో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు అందించే ఎక్స్‌ట్రాకార్పోరియల్ లైఫ్ సపోర్ట్ (ఎక్మో) విభాగంలో అరుదైన ఘనత సాధించింది. అంతర్జాతీయ ప్రమాణాలను ప్రామాణికంగా తీసుకుని వైద్యం అందిస్తున్నందుకు గాను ఎక్స్‌ట్రాకార్పోరియల్ లైఫ్ సపోర్ట్ ఆర్గనైజేషన్ (ఎల్సా) నుంచి అత్యున్నత స్థాయి ప్లాటినం అవార్డును దక్కించుకుంది. ఈ గుర్తింపు పొందిన దేశంలోని మొట్టమొదటి, ఏకైక ఆసుపత్రిగా యశోద హాస్పిటల్స్ చరిత్ర సృష్టించిందని సీనియర్ లీడ్ కన్సల్టెంట్ డాక్టర్ వి. రవిశంకర్ రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రోగుల భద్రత, నాణ్యమైన వైద్యం, అత్యుత్తమ అంతర్జాతీయ నిబంధనలు పాటించడం వల్లే ఈ అరుదైన గుర్తింపు సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు.తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు, ఎముక మజ్జ మార్పిడి వంటి సంక్లిష్ట చికిత్సలను అత్యంత నైపుణ్యం కలిగిన నిష్ణాతులైన వైద్య బృందం ఇక్కడ నిరంతరం అందిస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో ఎక్మో సదుపాయం ఉన్న ప్రత్యేక ఎయిర్ అంబులెన్స్ ద్వారా దేశవిదేశాల నుంచి రోగులను వేగంగా, సురక్షితంగా తరలించే వ్యవస్థను సైతం ఆసుపత్రి విజయవంతంగా నిర్వహిస్తోంది. అంతర్జాతీయ సంస్థలలో శిక్షణ పొందిన వైద్యుల పర్యవేక్షణలో భారతీయ క్రిటికల్ కేర్ రంగాన్ని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయికి తీసుకువెళ్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో యశోద హైటెక్ సిటీ మార్కెటింగ్ టీం లీడర్ చంద్రశేఖర్, మార్కెటింగ్ ప్రతినిధులు ఎస్.వి.వి. రామకృష్ణ, వి.సాయికిరణ్ పాల్గొన్నారు.



ఆ సినిమా తర్వాత నా గ్రాఫ్ మొత్తం పడిపోయింది..


# చాలా దెబ్బ పడింది : హీరో శ్రీకాంత్..



తెలుగు సినీ ప్రపంచంలో హీరోగా, ఆ తర్వాత నటుడిగా తనదైన ముద్ర వేశారు శ్రీకాంత్. విలన్ పాత్రలతో మొదలైన ఆయన ప్రయాణం ఊహించని విధంగా హీరోగా మారి ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను అందుకున్నారు. అయితే కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడు ఒక సినిమా వల్ల తన గ్రాఫ్ మొత్తం పడిపోయిందని... ఆ తర్వాత సినీ పరిశ్రమలో నిలదొక్కుకోవడానికి పడిన కష్టాలను వివరించారు. తెలుగు సినీ పరిశ్రమలో సుదీర్ఘకాలం హీరోగా రాణించిన శ్రీకాంత్.. ప్రస్తుతం సహాయ నటుడిగా అలరిస్తున్నారు. యంగ్ హీరోల సినిమాల్లో కీలక పాత్రలు పోషిస్తూ మెప్పిస్తున్నారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. తన సినీ ప్రస్థానం, ఎదురైన సవాళ్లు, మలుపుల గురించి వివరించారు. శ్రీకాంత్ సినీ రంగ ప్రవేశం కలలో కూడా ఊహించని విధంగా జరిగిందని తెలిపారు. మొదట్లో సినిమా పరిశ్రమలోకి రావాలని మాత్రమే కోరుకున్నానని, ఎలాంటి నిర్దిష్ట ప్రణాళికలు లేవని చెప్పారు. ఫిలిం ఇన్‌స్టిట్యూట్ ద్వారా నటనలో మెలకువలు నేర్చుకోవడం కెమెరా ముందు భయం లేకుండా నిలబడటానికి సహాయపడిందని, అయితే పరిశ్రమలో ఎవరూ పరిచయం లేరని, చాలా మొహమాటంగా ఉండేవాడినని వెల్లడించారు. "పీపుల్స్ ఎన్‌కౌంటర్" సినిమాతో తన ప్రయాణం మొదలైందని, ఆ తర్వాత "మధురానగరి", "సీతారత్నంగారి అబ్బాయి" వంటి చిత్రాల్లో అవకాశాలు వచ్చాయని శ్రీకాంత్ తెలిపారు. "సీతారత్నంగారి అబ్బాయి" చిత్రంలో విలన్ పాత్ర చేయడానికి మొదట అనుమానపడ్డానని.. కానీ పరిశ్రమలో స్థిరపడాలనే ఉద్దేశంతో ఒప్పుకున్నానని చెప్పారు. ఇలా దాదాపు 15 చిత్రాలలో విలన్‌గా నటించానని, విలన్‌గానే తన కెరీర్ ముగుస్తుందని భావించానని శ్రీకాంత్ వెల్లడించారు. తాను ప్రత్యేకంగా ఒక రూట్‌ను సృష్టించుకోలేదని, తన సక్సెస్‌లు, గుడ్‌విల్, టైమింగ్ వంటివి తన కెరీర్‌ను నడిపించాయని ఆయన పేర్కొన్నారు. హీరోగానే నటిస్తానని పట్టుబట్టి కూర్చోలేదని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నానని శ్రీకాంత్ అన్నారు. ఈ సమయంలో భరద్వాజ్ గారు తనను హీరోగా పరిచయం చేస్తానని హామీ ఇచ్చారని, విలన్ పాత్రలు మానేయమని చెప్పడంతో, ఆయన మాటపై నమ్మకంతో అన్ని కమిట్‌మెంట్‌లను పూర్తి చేసుకుని రెండు మూడు నెలలు వేచి చూశానని శ్రీకాంత్ తెలిపారు. అనుకున్నట్లుగానే భరద్వాజ్ దర్శకత్వంలో వచ్చిన "వన్ బై టు" చిత్రంతో తాను, జె.డి.చక్రవర్తి హీరోలుగా పరిచయం అయ్యారని, ఆ చిత్రం 100 రోజులు ఆడి మంచి విజయం సాధించిందని చెప్పారు. శివనాగేశ్వరరావు సహకారంతో ఆ కెరీర్ ముందుకు సాగిందని, అక్కడి నుండి వెనక్కి తిరిగి చూడలేదని అన్నారు. అదే బ్యానర్‌లో "దొంగ రాస్కెల్" వచ్చిందని, ఆ తర్వాత "ఆమె", "పెళ్ళి సందడి", "ఆహ్వానం", "ఎగిరే పావురమా", "వినోదం" వంటి వరుస విజయాలతో సోలో హీరోగా స్థిరపడ్డానని శ్రీకాంత్ సంతోషం వ్యక్తం చేశారు. ఇవన్నీ దైవఘటనే అని ఆయన చెప్పుకొచ్చారు. చిరంజీవి గారిని తన గాడ్‌ఫాదర్‌గా, స్ఫూర్తిగా భావిస్తానని, ఆయన స్ఫూర్తితోనే పరిశ్రమలోకి వచ్చానని శ్రీకాంత్ అన్నారు. మహాత్మ తన 100వ చిత్రం అని, ఆ తర్వాత కెరీర్‌లో ఒక మలుపు వచ్చిందని శ్రీకాంత్ వెల్లడించారు. "మహాత్మ" తర్వాత దాదాపు 25 చిత్రాలలో హీరోగా నటించినా అవి విజయాలు సాధించలేదని, దీనికి కారణం ఏమిటో తనకు తెలియదని అన్నారు. కొంతమంది కాలం బాగోలేదని అంటుంటారని, యువ నటుల ప్రవేశం కూడా ఒక కారణం కావచ్చని శ్రీకాంత్ అన్నారు. బోయపాటి సినిమా వచ్చే వరకు మధ్యలో ఒక సైలెంట్ గ్యాప్ వచ్చిందని ఆయన అన్నారు. తనకు వచ్చిన సినిమాల్లోనే మంచివి ఎంపిక చేసుకునేవాడినని, ఎప్పుడూ ఒక ప్లాన్‌తో కెరీర్‌ను నడిపించలేదని శ్రీకాంత్ స్పష్టం చేశారు.

అందరి ముందు తన ప్రేమను బయటపెట్టాడు..

# నేను సరే అన్నాను.. హీరోయిన్ అనుష్క..



సినిమా రంగంలోని మూస పద్ధతులను బద్దలు కొట్టిన నటి అనుష్క. ఆమె తన ప్రతిభ, అందంతో దక్షిణాది సినిమా స్వరూపాన్ని మార్చేసింది. ఆమె చాలా తక్కువ సమయంలోనే స్టార్ నటిగా ఎదిగింది. సూపర్‌స్టార్ నటులతో నటించి అభిమానుల హృదయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఆమె నాగార్జున, ప్రభాస్ వంటి ఎందరో నటులతో కలిసి నటించింది. టాలీవుడ్ లేడీ సూపర్‌స్టార్, 'జెజమ్మ' అనుష్క శెట్టి పేరు వినగానే అరుంధతి, బాహుబలి, భాగమతి వంటి భారీ చిత్రాలు గుర్తుకువస్తాయి. నటనతోనే కాకుండా తన హుందాతనంతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఈ మంగళూరు బ్యూటీ.. తాజాగా తన పాఠశాల రోజుల్లో జరిగిన మొదటి లవ్ ప్రపోజల్ తాలూకు ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. సాధారణంగా సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలు, ముఖ్యంగా వారి ప్రేమ, పెళ్లి విషయాలపై అభిమానుల్లో ఎప్పుడూ ఒక రకమైన క్యూరియాసిటీ ఉంటుంది. ఒక ఇంటర్వ్యూలో అనుష్క తన స్కూల్ రోజులను గుర్తుచేసుకుంటూ.. తనకు ఎదురైన మొదటి లవ్ ప్రపోజల్ గురించి మాట్లాడారు. తాను స్కూల్లో చదువుకునే రోజుల్లో ఒక అబ్బాయి తన ముందుకు వచ్చి ఎంతో ధైర్యంగా 'ఐ లవ్ యూ' అని ప్రపోజ్ చేశాడని స్వీటీ చెప్పుకొచ్చారు. ఆ వయసులో అసలు 'ఐ లవ్ యూ' అంటే పూర్తి అర్థం ఏంటో కూడా తనకు సరిగ్గా తెలియదని అనుష్క నవ్వుతూ ఒప్పుకున్నారు. అయితే ఆ అబ్బాయి అంత ధైర్యంగా వచ్చి తన మనసులోని మాట చెప్పేసరికి.. తనేమీ పెద్దగా ఆలోచించకుండా వెంటనే 'ఓకే' అని సమాధానం ఇచ్చేసినట్లు క్లారిటీ ఇచ్చారు. ఆ వయసులో ఉన్న అమాయకత్వం, అల్లరి వల్ల ఆ ప్రపోజల్‌ను చాలా లైట్‌గా తీసుకున్నానని, కానీ జీవితంలో ఆ క్షణాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని ఆమె ఎమోషనల్‌గా పంచుకున్నారు. యోగా టీచర్‌గా కెరీర్ ప్రారంభించి, నాగార్జున 'సూపర్' సినిమాతో వెండితెరకు పరిచయమైన అనుష్క.. ఆ తర్వాత హీరోలతో సమానమైన స్టార్‌డమ్ సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం 40 ఏళ్లు దాటినా ఆమె ఇంకా సింగిల్‌గానే ఉంటుండటంతో తరచూ ఆమె పెళ్లిపై రకరకాల రూమర్స్ వస్తూనే ఉంటాయి. ముఖ్యంగా కొందరు బిజినెస్‌మెన్‌లతో ఆమె పెళ్లి జరగబోతోందంటూ వచ్చే వార్తలను ఆమె టీమ్ ఖండిస్తూనే ఉంది. ప్రస్తుతం అనుష్క తెలుగులో వైవిధ్యమైన ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. స్వీటీ పంచుకున్న ఈ స్కూల్ డేస్ క్రష్ స్టోరీ ఇప్పుడు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

# పోరాటి ఓడిన భారత్.. వన్డే సిరీస్ ఇంగ్లాండ్ కైవసం



మూడవ వన్డేలో ఇంగ్లండ్ 27 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది.

లార్డ్స్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 387..

మూడవ వన్డేలో ఇంగ్లండ్ 27 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది. లార్డ్స్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 387 పరుగులు చేసింది. దీంతో భారత్ 50 ఓవర్లలో కేవలం 360 పరుగులు మాత్రమే చేయగలిగింది. రోహిత్ శర్మ 138 పరుగులు చేసినప్పటికీ విజయాన్ని దక్కించుకోలేక పోయాడు. 388 పరుగుల లక్ష్య ఛేదనలో భారత ఆటగాళ్లు రోహిత్ శర్మ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 147 పరుగులు, గిల్ 78 బంతుల్లో 77 పరుగులు చేసి అవుటయ్యాడు. ఆ తర్వాత రోహిత్, విరాట్ కోహ్లీతో కలిసి రెండో వికెట్‌కు 113 పరుగులు, రోహిత్ 111 బంతుల్లో 17 ఫోర్లు, ఐదు సిక్సర్లతో 138 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ కూడా 60 బంతుల్లో 74 పరుగులు చేసి అర్ధ సెంచరీ సాధించాడు. అతను 4 ఫోర్లు, మూడు సిక్సర్లతో అవుటయ్యాడు. అంతకుముందు ఇంగ్లండ్ తరఫున బెన్ డకెట్ 135 బంతుల్లో 141 పరుగులు చేశాడు. జాకబ్ బెథెల్ 91 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 192 పరుగులు, ఆ తర్వాత, జో రూట్ 74 పరుగులతో నాటౌట్‌గా నిలవగా, జోస్ బట్లర్ 41 పరుగులు చేశాడు. వీరిద్దరూ చివరి 19 బంతుల్లో 63 పరుగులు చేసి ఇంగ్లండ్ స్కోరును 387/3కి చేర్చారు. భారత్‌పై వన్డేల్లో ఇంగ్లండ్‌కు ఇదే అత్యధిక స్కోరు. భారత్ తరఫున ప్రసిద్ధ్ కృష్ణ 2 వికెట్లు తీయగా, ప్రిన్స్ యాదవ్ 1 వికెట్ పడగొట్టాడు.

# పడిలేచిన 'తెలుగింటి' బంగారం

రెండు ఒలింపిక్ పతకాలు.. ఆమె తప్ప ఏ భారత షట్లరూ సాధించలేదు




బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో బంగారు పతకం.. ఆమె తప్ప ఏ భారత మహిళా షట్లర్ అందుకోలేదు జపాన్ ఓపెన్ సూపర్ 750 విజేతగా.. ఆమె తప్ప మరొకరు కాలేకపోయారు. పైన ఉపోద్ఘాతమంతా తెలుగు తేజం, స్టార్ షట్లర్ పీవీ సింధుగురించి.. భారత బ్యాడ్మింటన్ చరిత్రలో ఆమె అరుదైన ఘనత సాధించింది. తన కెరీర్‌లోనే కాకుండా.. ఇప్పటి వరకు ఎవరు కూడా జపాన్ ఓపెన్ ఫైనల్‌లో గెలిచి టైటిల్‌ను అందుకోలేదు. ఇప్పుడు ఆమె సాధించింది. కానీ, ఇదేమీ అంత సులువుగా రాలేదు. గత రెండేళ్ల నుంచి.. కాదు సరిగ్గా చెప్పాలంటే ఓ మేజర్ టైటిల్‌ను నెగ్గి దాదాపు నాలుగేళ్లు అవుతోంది. గాయాలతో సతమతమై.. ఓ దశలో ఆటకు అన్‌ఫిట్ అనేంత కుంగిపోయింది. కానీ, ఫీనిక్స్ పక్షిలా ఓటములనే మెట్లుగా చేసుకొని విజయాల బావుటా ఎగరవేసింది.

**ఇంకా సాధించాలని..**

2024లో సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ టోర్నీ విజేతగా నిలిచిన సింధు.. ఈ రెండేళ్లలో జరిగిన అనేక టోర్నమెంట్లలో ఓడిపోయింది. ఇది కాస్త చిన్న టోర్నీనే. ఆ తర్వాత ఆస్ట్రేలియన్ ఓపెన్, థాయ్‌లాండ్ ఓపెన్, కెనడా ఓపెన్.. ఇలా ప్రతి దాంట్లోనూ ఓటమే ఎదురైంది. ఒకదశలో సైనా నెహ్వాల్ మాదిరిగా సింధు కూడా ఆటకు దూరమవుతుందేమోనని అంతా భావించారు. ఎంత కిందకు పడితే.. అంత పైకి ఉవ్వెత్తున వస్తానని ఆమె ఆటతో మరోసారి నిరూపించింది. వరుసగా టోర్నీలు ఓడిపోతే సహజంగానే నిరుత్సాహం వస్తుంది. అన్నీ సొంతం చేసుకున్నాం.. ఇంకేం ఉంటుందని నిరాశతో ఉంటారు. కానీ, తాను సాధించాల్సినవి చాలా ఉందని ఇప్పుడీ విజయంతో నిరూపించింది.


**తేలికగా దొరికిందని అంటారేమో..**

చివరిసారిగా 2022లో స్విస్ ఓపెన్ సూపర్ 300 ఛాంపియన్ కావడమే ఈ నాలుగేళ్లలో అతిగొప్ప విజయం. ఇప్పుడు ఆ లోటును పూరిస్తూ జపాన్ ఓపెన్‌ను కైవసం చేసుకుంది. క్వార్టర్ ఫైనల్‌కు ముందే ఒకుహర వైదొలగడం, సెమీస్ మ్యాచ్‌లో యుఫీయ్ మధ్యలోనే అర్ధంతరంగా నిష్క్రమించడంతో పీవీ సింధు ఫైనల్‌కు తేలికగానే వచ్చిందని కొందరు భావించారు. కానీ, అంతకుముందు ప్రతి మ్యాచ్‌లోనూ టాప్ ప్లేయర్లపై ఆధిపత్యం ప్రదర్శించింది. ఫైనల్‌లో యమగుచి ఎదురు కావడంతో మరోసారి ఫలితం ఎలా ఉంటుందోనని కాస్త టెన్షన్ కలిగింది అభిమానుల్లో. కానీ, తొలి పాయింట్ నుంచే ప్రత్యర్థిపై సింధు ఆధిపత్యం ప్రదర్శించింది. పోటీలోకి వస్తుందని అనిపించినప్పుడల్లా యమగుచిని వెనక్కి నెడుతూ ముందుకు సాగింది. చివరి పాయింట్ అనంతరం సంతోషంతో ఆమె చేసి విజయనాదం అద్భుతమనే చెప్పాలి.

**భర్త మద్దతు..**

పీవీ సింధు తల్లిదండ్రులు పీవీ రమణ, విజయ కూడా క్రీడాకారులే. ప్రతి టూర్ సమయంలో ఆమె వెంట వారుండేవారు. 2024 డిసెంబర్‌లో పీవీ సింధుకు దత్త సాయితో వివాహమైంది. డేటా సైంటిస్ట్‌గా పనిచేసే ఆయన కూడా క్రీడాభిమానే. ఇదే మాటను ఓ సందర్భంలో సింధు తెలిపింది. గత ఆస్ట్రేలియన్ ఓపెన్ ఆడేటప్పుడు మానసికంగా ఇబ్బంది పడుతున్నప్పుడు దత్తసాయి కోచ్‌గా మారి మద్దతుగా నిలిచారు.

# గోల్‌పోస్ట్ ఎదుట గోడ.. అర్జెంటీనాకు అసలైన సవాల్ అతడే..



క్లియాన్ ఎంబాపె.. 2026 ప్రపంచకప్‌లో ఇప్పటివరకు టాప్ గోల్ స్కోరర్. కానీ, అత్యంత కీలకమైన సెమీస్‌లో మాత్రం ఒక్క గోల్ అయినా చేయాలని యత్నించాడు.. అదీ నెరవేరలేదు. ఫలితంగా ఫ్రాన్స్ ఫైనల్స్ ఆశలు నీరుగారిపోయాయి. సెమీస్‌లో ఎంబాపె గోల్ కొట్టకుండా ఎదురుగా ఓ అడ్డుగోడ ఎదురుగా నిలిచింది. దానిపేరు.. ఉనై సైమన్.. స్పెయిన్ గోల్‌కీపర్..! ఇప్పుడు ఫైనల్స్‌లో ఫుట్‌బాల్ గాడ్ మెస్సికి కళ్లెం వేసేందుకు సిద్ధమవుతున్నాడు.

**చెత్తగా క్లబ్ సీజన్ మొదలుపెట్టి..**

వాస్తవానికి ప్రపంచకప్ వచ్చే వరకు క్లబ్ మ్యాచ్‌ల్లో సైమన్ సీజన్ అత్యంత చెత్తగా సాగింది. గోల్‌కీపర్‌గా 50 గోల్స్‌ను అడ్డుకోలేకపోయాడు. స్పెయిన్ జట్టుకు గోల్‌కీపర్‌ను ఎవర్ని ఎంచుకోవాలన్న అంశంపై పలు సవాళ్లు వచ్చాయి. సహచర గోల్‌కీపర్ డేవిడ్ రాయ్ నుంచి సైమన్ తీవ్రమైన పోటీ ఎదుర్కొన్నాడు. డేవిడ్ ఈ సీజన్ ప్రీమియర్ లీగ్ గోల్డెన్ గ్లవ్ కూడా అందుకొన్నాడు. కానీ, స్పెయిన్ కోచ్ లూయిస్ డి లా ఫ్యుయెంటా మాత్రం సైమన్‌పై నమ్మకముంచి జట్టులోకి తీసుకొన్నాడు.

**ప్రపంచకప్‌లో విశ్వరూపం చూపి..**

ప్రపంచకప్‌లో స్పెయిన్‌తో తలపడిన 7 జట్లలో బెల్జియం మినహా మరే జట్టు ఒక్క గోల్ కూడా చేయలేదు. దీంతో సైమన్ ఆరు మ్యాచ్‌ల్లో క్లీన్ షీట్లను సాధించాడు. 96ఏళ్ల ప్రపంచకప్‌లో ఈ రికార్డ్ సాధించిన గోల్‌కీపర్ అతడే. గత రికార్డు ఐదు క్లీన్‌షీట్లే. ఇది ఏడుగురు ఆటగాళ్ల పేరిట ఉంది. ప్రపంచకప్‌లో 630 నిమిషాలపాటు ప్రత్యర్థులకు స్కోర్ ఇవ్వని గోల్‌కీపర్‌గా నిలిచాడు. ఈ టోర్నీలోనే క్రిస్టియానో రొనాల్డో ప్రాతినిధ్యం వహించిన పోర్చుగీస్ జట్టు 10 ప్రయత్నాలు చేసినా ఒక్క షాట్‌ను స్పెయిన్‌పై గోల్‌గా మలచలేకపోయింది.

**క్రమశిక్షణే బలం..**

1997లో స్పెయిన్‌లోని బాస్క్‌లో సైమన్ జన్మించాడు. తల్లి బాస్క్‌లోని రీజనల్ పోలీస్ ఫోర్స్‌లో, తండ్రి గార్డియా సివిల్‌లో పనిచేశారు. దీంతో అతడికి క్రమశిక్షణగా మెలగడం చిన్నప్పటి నుంచే అలవాటైంది. అది ఆటలో కూడా కనిపిస్తుంది. 10 ఏళ్ల వయసులో ఫుట్‌బాల్ ఆడటం మొదలుపెట్టిన సైమన్ 14 ఏళ్ల వయసుకు అథ్లెటిక్ బిల్బావో క్లబ్‌లో చేరాడు. నాటి నుంచి అందులోనే కొనసాగుతున్నాడు. ఫుట్‌బాల్ ముగిశాక.. మీడియాకు, ఫ్యాన్స్‌కూ దూరంగా ఉండటం సైమన్‌కు అలవాటు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com